# పెన్ పవర్

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి


తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 36 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట సోమవారం 13 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 36 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA MON 13 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# విశాఖకు పదేళ్ల సమయం చాలు







- ఆంధ్రప్రదేశ్‌కు విశాఖపట్నం
- ఆర్థిక రాజధానిగా రూపకల్పన
- 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ
- దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు రాక
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ
- రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులు వస్తాయని లోకేశ్ ధీమా

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి కాగా, రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దనున్నట్లు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2047 నాటికి విశాఖను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు. విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం రిషికొండలో జరిగిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసంగించారు."ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు మా విధానానికే పట్టం కట్టారు. సమర్థ పాలన, ఉద్యోగాల కల్పన, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయడం కోసమే 94 శాతం సీట్లతో మమ్మల్ని గెలిపించారు" అని లోకేశ్ అన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడానికి 30 ఏళ్లకు పైగా సమయం పడితే, విశాఖను అభివృద్ధి చేయడానికి పదేళ్ల సమయం చాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇది తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.

**భారత్‌లోనే అతిపెద్ద విదేశీ పెట్టుబడి విశాఖకు**

విశాఖ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని లోకేశ్ వివరించారు. "గత 17 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతానికి పైగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌కే వచ్చాయి. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్, భారత చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) కూడా విశాఖపట్నానికే రాబోతోంది" అని ఆయన కీలక ప్రకటన చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా విశాఖలో శక్తివంతమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు, అందులో కేవలం విశాఖలోనే 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు**

కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండటం వల్ల అభివృద్ధి బుల్లెట్ రైలు వేగంతో దూసుకెళుతోందని లోకేశ్ అభివర్ణించారు. "డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగాం.

వివరాలు 2లో..

## ఢిల్లీలోని ఎంబసీ మాదే...

### తాలిబన్ జెండా ఎగరేసి ప్రకటించిన అఫ్ఘన్ మంత్రి!

- ఢిల్లీలోని అఫ్ఘాన్ రాయబార కార్యాలయం తమదేనన్న మంత్రి ముత్తఖీ
- మీడియా సమావేశంలో తాలిబన్ల జెండా ప్రదర్శన
- ఈసారి మహిళా పాత్రికేయులకు మీడియా సమావేశానికి అనుమతి
- మహిళల విద్యను తాము వ్యతిరేకించడం లేదని స్పష్టీకరణ
- భద్రత విషయంలో పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ
- అటారీ-వాఘా సరిహద్దు తెరవాలని భారత్‌కు విజ్ఞప్తి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**భారత్‌లో పర్యటిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ సంచలన ప్రకటన చేశారు. న్యూఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయం పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన ముందు, వెనుక ఇస్లామిక్ ఎమిరేట్ (తాలిబన్) జెండాను ఉంచి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్ ఇంకా అధికారికంగా తాలిబన్



## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు



- పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం
- అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య
- ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ
- ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- విషయంపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్, నివేదికకు ఆదేశం

వివరాలు 2లో..

## వైసీపీ నేతలపై బాలకృష్ణ ఫైర్... అధికారం కోసమే కొత్త నాటకాలు!



- వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఎమ్మెల్యే బాలకృష్ణ
- మళ్లీ అధికారం కోసమే వారి పనికిమాలిన ప్రసంగాలు అంటూ విమర్శ
- గత ప్రభుత్వ హయాంలో హిందూపురం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపణ
- వైద్య కళాశాలల అభివృద్ధిని వైసీపీ పట్టించుకోలేదని ధ్వజం
- తుమ్మలకుంటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బాలయ్య

వివరాలు 2లో..

## ఆ భవనాల వాడకానికి సలహాలివ్వండి

- రుషికొండ భవనాల వినియోగంపై ప్రజల సూచనలు కోరిన ప్రభుత్వం
- పర్యాటక శాఖకు మెయిల్ చేయాలన్న టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి
- పౌరుల సూచనలపై మంత్రుల బృందం సమీక్ష



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం లో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ ల వినియోగంపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ భవనాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందనే విషయంపై ప్రజల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రజలకు ఓ విజ్ఞప్తి చేసింది.ప్రజలు తమ సలహాలు, సూచనలను rushikonda@aptdc.inకు మెయిల్ చేయాలని టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి కోరారు. ఈ నెల 17న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమ్రపాలి తెలిపారు. ఆయా సంస్థల నుంచీ సూచనలు కోరుతామన్నారు. పౌరులు, సంస్థల నుంచి అందుకున్న సూచనలపై మంత్రుల బృందం సమీక్ష జరుపుతుందని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆమ్రపాలి పేర్కొన్నారు.

## ఇందిరా గాంధీ చేసిన పొరపాటు అదే..

### ఆపరేషన్ బ్లూస్టార్‌పై చిదంబరం సంచలన వ్యాఖ్యలు

- ఆపరేషన్ బ్లూస్టార్ ఒక తప్పుడు మార్గం అని వ్యాఖ్యానించిన చిదంబరం
- ఆ పొరపాటుకు ఇందిరా గాంధీ ప్రాణాలతో మూల్యం చెల్లించారన్న కాంగ్రెస్ నేత
- అయితే అది ఇందిర ఒక్కరి నిర్ణయం కాదని, సమష్టి నిర్ణయమని వెల్లడి
- పంజాబ్‌లో ఖలిస్థాన్ వాదం ఇప్పుడు దాదాపుగా కనుమరుగైందన్న సీనియర్ నేత



వివరాలు 2లో..

## విశాఖకు గూగుల్... రాష్ట్ర చరిత్రలో ఇది ఒక మైలురాయి

- హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌లా.. విశాఖకు గూగుల్ అంటూ బీదా రవిచంద్ర వ్యాఖ్యలు
- సీఎం చంద్రబాబు దార్శనికత వల్లే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
- రూ.55 వేల కోట్లతో అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- గత ప్రభుత్వ ఐదేళ్ల పనితీరును 16 నెలల్లోనే అధిగమించామని వెల్లడి
- ప్రాంతానికో పరిశ్రమతో అభివృద్ధి వికేంద్రీకరణకు శ్రీకారం
- విశాఖ టెక్ హబ్‌గా, తిరుపతి ఎలక్ట్రానిక్స్ హబ్‌గా అభివృద్ధి



వివరాలు 2లో..

## జగన్ వస్తున్నారని తెలిసి ఆ హామీ ఇచ్చారు

- సుమారు రూ. 540 కోట్ల బకాయిలు చెల్లించలేదని రోజా ఆరోపణ
- సీజన్ ముగిసి నాలుగు నెలలైనా రైతులకు అందని డబ్బులు
- జగన్ పర్యటనను దృష్టిలో పెట్టుకునే హామీ ఇచ్చారని విమర్శ
- రైతులు సమావేశం పెట్టుకోవడానికి కూడా అనుమతి నిరాకరిస్తున్నారంటూ ఆగ్రహం
- బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు మామిడి రైతులను దారుణంగా మోసం చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ. 540 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. సొంత జిల్లా మామిడి రైతులకు బాబు మార్కు మోసం అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. "మోసానికి మారుపేరు చంద్రబాబు! నమ్మిన వారినే మోసం చేయడం



## ఆ పాపం మీదే, డ్రామాలు ఆపండి

### రోజాపై పంచుమర్తి అనురాధ ఫైర్



- కల్తీ మద్యం వ్యవహారంలో వైసీపీ, టీడీపీ మధ్య మాటల యుద్ధం
- వైసీపీ నేత రోజాపై టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర విమర్శలు
- మాట మీద నిలకడ లేకే 'తైతక్కల రోజా' అనాల్సి వస్తోందని వ్యాఖ్య
- మొలకలచెరువు కల్తీ మద్యం పాపం వైసీపీ ప్రభుత్వానిదేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వమే ఈ వ్యవహారాన్ని బయటపెట్టిందన్న అనురాధ

వివరాలు 2లో..




## చంద్రబాబుపై మోడీ 'మెప్పు మంత్రం'.. బుట్టలో పడితే కష్టమేనా?

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. రాజకీయ చతురత చాలా భిన్నంగా ఉంటుంది. ఆయన ఎవరినీ అంత సామాన్యంగా మెచ్చుకోరు. ఒకవేళ మెచ్చుకున్నారంటే.. ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నార న్న సంకేతాలు ఇచ్చేసినట్టేనన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతుంది. ఏదైనా సమస్య వచ్చినప్పుడు.. నేతలను ప్రసన్నం చేసుకునేందుకు మోడీ వేసే తొలి గేలం మెప్పు. వారిని ఆకాశానికి ఎత్తేస్తారు. ఇక, పదే పదే సమస్యలతో తన వద్దకు వచ్చే వారిని కూడా ఆయన మెచ్చుకుంటారు. తద్వారా.. వారి నోటికి తాళం వేసే ప్రయత్నం చేస్తారని అంటారు. అంటే.. ఎవరైన పదే పదే సమస్యల చిట్టాను పట్టుకుని ప్రధాని చుట్టూ తిరిగితే.. ఆయన సహించలేరు. వీరిని నిలువరించేందుకు పలు మంత్రాలు వేస్తారు. దీంతో కీలకమైంది.. మెప్పు మంత్రం. దీని ద్వారా ఏదైనా అడగాలని అనుకున్నవారు కూడా.. మోడీ మాటలకు పడిపోతారు. ఈ విషయాన్ని గతంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ మాత్రమే కాదు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పుకొచ్చారు. %--%మేం ఏదో అడగాలని ఆయన దగ్గరకు వెళ్తాం. ముందు బాగా రిసీవ్ చేసుకుంటారు. ఏదైనా సమస్య చెప్పే సరికి.. మీరు అద్భుతం.. చాలా ఫ్యూచర్ ఉంది.. అని మెచ్చుకుంటారు. ఇంక మేం ఏం మాట్లాడతాం. %--% అని నితీష్ వ్యాఖ్యానించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఇలానే.. ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు విషయంలోనూ మోడీ వ్యవహరిస్తున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఏపీ సీఎం చంద్రబాబును తాజాగా మోడీ ఆకాశానికి ఎత్తేశారు. బాబు విజన్, సుపరిపాలన అద్భుతం అంటూ.. ప్రశంసలు గుప్పించారు. అంతేకాదు.. 2000 సంవత్సరం నుంచి కూడా తనకు బాబుతో సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇంకేముంది.. సహజంగానే పొగడ్తలకు పడిపోని నాయకుడు ఎవరుంటారు. పైగా చంద్రబాబు అయితే.. మరీ ఎక్కువ. ఫలితంగా.. ఏపీ సమస్యలపై కేంద్రం వద్ద ఆయన గట్టిగా మాట్లాడలేని పరిస్థితి వస్తుందని అంటున్నారు పరిశీలకులు. మోడీకి కావాల్సింది కూడా. . ఇదే!. అందుకే.. తరచుగా బాబుపై మోడీ ప్రశంసల మంత్రాలు పఠిస్తున్నారని హెచ్చరిస్తున్నారు. కానీ, ఈ మెప్పులకు పడిపోకుండా.. రాష్ట్రానికి కావాల్సినవి అడిగి తీసుకోవాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుపై ఉంటుందని మోడీ గురించి బాగా తెలిసిన విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి బాబు ఏం చేస్తారో చూడాలి.

# ఢిల్లీలోని ఎంబసీ మాదే...

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాన్ని గుర్తించనప్పటికీ, ఎంబసీలో పాత జెండానే కొనసాగుతున్నప్పటికీ ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. "ఇది మా జెండా. దీని నీడలోనే మేం జిహాద్ చేశాం. ఈ ఎంబసీ నూటికి నూరు శాతం మాదే. ఇక్కడ పనిచేస్తున్న వారంతా మాతోనే ఉన్నారు" అని ముత్తాఖీ ఒక ప్రశ్నకు బదులిస్తూ తేల్చి చెప్పారు. గతంలో మహిళా జర్నలిస్టులను అనుమతించలేదని విమర్శలు రావడంతో, ఈసారి ఆదివారం నాటి సమావేశానికి మహిళా జర్నలిస్టులతో సహా పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులను అనుమతించారు.

**భారత్‌తో ఫలవంతమైన చర్చలు**

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో జరిపిన చర్చలు ఫలవంతంగా, నిర్మాణాత్మకంగా సాగాయని ముత్తాఖీ తెలిపారు. "వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, విమాన సర్వీసులు, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించాం. వాణిజ్య వీసాలు, విద్యార్థుల మార్పిడి, ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు భారత్ సంసిద్ధత వ్యక్తం చేసింది" అని ఆయన వివరించారు. కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా భారత్ నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. ఢిల్లీ-కాబూల్, ముంబై-కందహార్, అమృత్‌సర్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కొత్త విమాన సర్వీసులను ప్రారంభించే ప్రణాళికలను ముత్తాఖీ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి వాణిజ్య కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు, ఖనిజాలు, వ్యవసాయం, క్రీడల రంగాల్లో సహకారంపై కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు. ఆఫ్ఘన్ సరుకుల కోసం అటారీ-వాఘా సరిహద్దును తెరవాలని భారత్‌ను కోరినట్లు ఆయన ధృవీకరించారు.

**మహిళల విద్య, పాకిస్థాన్‌పై వ్యాఖ్యలు**

మహిళల హక్కులపై అడిగిన ప్రశ్నకు, "ఇస్లాంలో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా అందరి హక్కులకు రక్షణ ఉంది. మేం విద్యకు వ్యతిరేకం కాదు. విద్య హరామ్ కాదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో బాలికలతో సహా కోటి మందికి పైగా విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్నారని, కేవలం కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లోనే ఆంక్షలున్నాయని పేర్కొన్నారు.

పాకిస్థాన్ విషయంలో ముత్తాఖీ కఠిన స్వరంతో మాట్లాడారు. "మేం శాంతియుత సంబంధాలనే కోరుకుంటాం. కానీ సంబంధాలు దెబ్బతింటే, భద్రతను ఎలా కాపాడుకోవాలో మాకు కూడా తెలుసు" అని హెచ్చరించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను నిందించే బదులు పాకిస్థాన్ తమ చెక్‌పోస్టులను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు తమ గడ్డపై లేరని ఆయన స్పష్టం చేశారు.

## జగన్ వస్తున్నారని తెలిసి ఆ హామీ ఇచ్చారు

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రత్యేకత. ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, నమ్మి ఓటేసిన ప్రజలను మోసం చేశారు. ఇచ్చిన హామీల గురించి అడిగితే 'నాలుక మందం' అంటున్నారు. ఇప్పుడు సొంత జిల్లా చిత్తూరు మామిడి రైతులకూ చంద్రబాబు తనదైన శైలిలో మోసం చేస్తున్నారు.

మా పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గారు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో మామిడి రైతుల సమస్యలపై పర్యటించి, వారికి గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. జగనన్న బంగారుపాళ్యానికి రానున్నారన్న సమాచారం తెలిసి, రైతులను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు కొత్త నాటకం ఆడారు. తోతాపురి మామిడి కిలోకు ఫ్యాక్టరీలు రూ.8, ప్రభుత్వం రూ.4 చొప్పున మొత్తం రూ.12 ఇస్తామని హామీ ఇచ్చి, మామిడి రైతుల సమస్య పరిష్కారమైందని అబద్ధ ప్రచారం చేశారు. చంద్రబాబు మాటను నమ్మిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దాదాపు 30 వేల మంది రైతులు 4.5 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఫ్యాక్టరీల వాటా రూ.360 కోట్లు, ప్రభుత్వ వాటా రూ.180 కోట్లు కలిపి, మొత్తం రూ.540 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. కానీ మామిడి సీజన్ ముగిసి నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు అందలేదు. తమ ఆవేదనను చర్చించుకోవడం కోసం రైతులు రాజకీయాలకు అతీతంగా బంగారుపాళ్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవాలనుకున్నా, ఆ సమావేశానికి అనుమతి ఇవ్వకపోవడం దారుణం. చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా మామిడి రైతుల బకాయిలు తక్షణం చెల్లించాలని చిత్తూరు జిల్లా ఆడబిడ్డగా నేను డిమాండ్ చేస్తున్నాను. మామిడి రైతుల పోరాటానికి ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుంది" అని రోజా పేర్కొన్నారు.

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమ్మాయిలు, ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఆమె సూచించారు. అయితే, ఇలాంటి కిరాతక ఘటనల పట్ల తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆదివారం కోల్‌కతా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ, "బయటి రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. రాత్రిపూట ఎవరు ఎక్కడికి వెళుతున్నారో పోలీసులకు తెలియదు. ప్రతి ఇంటికీ వెళ్లి పోలీసులు కాపలా కాయలేరు కదా. రాత్రి 12:30 గంటలకు బయటకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే...! మేము ఆ ఘటనను ఖండిస్తున్నాం. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ అందరికీ ఉంది, కానీ జాగ్రత్తగా ఉండాలి" అని మమతా బెనర్జీ అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి కూడా బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు.

**అసలేం జరిగింది?**

ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఓ యువతి దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి భోజనం కోసం కాలేజీ క్యాంపస్ బయటకు వెళ్లింది. ఆ సమయంలో బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించి, అసభ్యంగా ప్రవర్తించారు. విద్యార్థిని స్నేహితుడిని బెదిరించి పంపించివేసి, ఆమెను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్ కూడా లాక్కుని పడేశారు. కాసేపటి తర్వాత ఆ స్నేహితుడు మరికొందరితో కలిసి అక్కడికి చేరుకోగా, విద్యార్థిని గాయాలతో కిందపడి ఉండటాన్ని గమనించి ఆసుపత్రికి తరలించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనకు సంబంధించి షేక్ రియాజుద్దీన్, అపు బౌరి, ఫిర్దోస్ షేక్‌లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (%చీజఔ%) కూడా స్పందించింది. ఐదు రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని పశ్చిమ బెంగాల్ డీజీపీని ఆదేశించింది. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెడికల్ కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## విశాఖకు పదేళ్ల సమయం చాలు

- మొదటి పేజి తరువాయి

కేంద్రం రూ.11 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.3 వేల కోట్లు అందించి ప్లాంట్‌ను ఆదుకున్నాయి. ప్రస్తుతం మూడు ఫర్నేస్‌లు పనిచేస్తున్నాయి. త్వరలోనే వంద శాతం సామర్థ్యంతో నడిపి లాభాల బాట పట్టిస్తాం" అని ఆయన వివరించారు. రైల్వే జోన్ సాధించామని, స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఈ పెట్టుబడులు తీసుకురావడం వెనుక ఎనిమిదేళ్ల కృషి ఉందని లోకేశ్ తెలిపారు. సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్నను 2017లో కాలిఫోర్నియాలో కలిసినప్పటి నుంచి ఈ ప్రయాణం మొదలైందని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ విశాఖకు రావడంలో మంతెన రామరాజు, ఎన్నారై టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, ఐఏఎస్ అధికారి కాటంనేని భాస్కర్ వంటి వారు కీలక పాత్ర పోషించారని అభినందించారు. రాబోయే మూడు నెలల్లో మరిన్ని పెట్టుబడులు విశాఖకు తరలివస్తాయని, ఏ ఒక్క పెట్టుబడి కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ చేసిన పొరపాటు అదే..

1984 నాటి ఆపరేషన్ బ్లూస్టార్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం సంచలన వ్యాఖ్యలు చేశారు. పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయాన్ని ఉగ్రవాదుల నుంచి విడిపించేందుకు సైన్యాన్ని ఉపయోగించడం ఒక 'తప్పుడు మార్గం' అని ఆయన అభివర్ణించారు. ఆ పొరపాటుకు నాటి ప్రధాని ఇందిరా గాంధీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించుకున్నారని వ్యాఖ్యానించారు. కసౌలీలో జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో పాల్గొన్న చిదంబరం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "సైనిక అధికారుల పట్ల నాకు ఎలాంటి అగౌరవం లేదు, కానీ స్వర్ణ దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవడానికి అది సరైన పద్ధతి కాదు. కొన్నేళ్ల తర్వాత సైన్యాన్ని దూరంగా ఉంచి, సరైన పద్ధతిలో ఎలా చేయాలో మేమే చూపించాం. బ్లూస్టార్ ఒక తప్పుడు విధానం, ఆ తప్పు వల్లే ఇందిరా గాంధీ తన జీవితాన్ని కోల్పోయారని నేను అంగీకరిస్తున్నాను" అని చిదంబరం స్పష్టం చేశారు. అయితే, ఆ నిర్ణయం కేవలం ఇందిరా గాంధీ ఒక్కరిదే కాదని, సైన్యం, పోలీసులు, నిఘా వర్గాలు, సివిల్ సర్వీస్ అధికారులందరి సమష్టి నిర్ణయమని ఆయన వివరించారు. ప్రస్తుత పంజాబ్ పరిస్థితిపై కూడా చిదంబరం స్పందించారు. పంజాబ్‌లో ఖలిస్థాన్ లేదా ప్రత్యేక దేశం కోసం డిమాండ్లు దాదాపుగా కనుమరుగయ్యాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఆర్థిక దుస్థితేనని పేర్కొన్నారు. "నేను పంజాబ్‌లో పర్యటించినప్పుడు నాకు అర్థమైంది ఏమిటంటే, అక్కడ వేర్పాటువాదం దాదాపుగా చచ్చిపోయింది. ఆర్థిక సమస్యలే అసలైన సవాలుగా మారాయి" అని ఆయన తెలిపారు.

**ఏమిటీ ఆపరేషన్ బ్లూస్టార్?**

1984 జూన్ 1 నుంచి 8 వరకు అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆపరేషన్ బ్లూస్టార్ జరిగింది. ఖలిస్థాన్ వేర్పాటువాద నేత జర్నైల్ సింగ్ భింద్రాన్‌వాలే, అతడి అనుచరులను ఆలయం నుంచి ఏరివేసేందుకు నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం సైనిక చర్య చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో వందలాది మంది మరణించారు. ఈ ఘటన సిక్కుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. దీనికి ప్రతీకారంగా, అదే ఏడాది అక్టోబర్ 31న ఇందిరా గాంధీని ఆమె సిక్కు బాడీగార్డులే హత్య చేశారు.

## ఆ పాపం మీదే, డ్రామాలు ఆపండి

వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాట మీద నిలకడ లేకపోవడం వల్లే రోజాను 'తైతక్కల రోజా' అని పిలవాల్సి వస్తోందంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొలకలచెరువులో ఇటీవల వెలుగుచూసిన కల్తీ మద్యం వ్యవహారానికి గత వైసీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. "పీనుగ పోయినా... ఆ పీనుగ చేసిన పాపం ఇంకా అక్కడ అక్కడ కన్పిస్తూనే ఉంది తైతక్కల రోజా గారు. మీ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజల రక్తాన్ని స్ట్రా వేసి మరీ పీల్చేశారు... అది గుర్తుంచుకోండి. మీ పాపాల్ని తుడిచే ప్రయత్నంలోనే మొలకల చెరువులో కల్తీ సారా వ్యవహారం వెలుగులోకి వచ్చిందనే విషయం తెలుసుకోండి. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ కల్తీ సారా పాపం పురుడు పోసుకుంది. దాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయట పెట్టింది. మొలకల చెరువు కల్తీ సారా అంశాన్ని బయట పెట్టింది కూటమి ప్రభుత్వం. ప్రభుత్వంలోని ఎక్సైజ్ అధికారులు, మేము ప్రక్షాళన చేస్తుంటే... ఆ పాపాన్ని ప్రభుత్వంపై నెడతున్నారు. గొడ్డలి పోటు నుంచి గులక రాయి వరకు మీ డ్రామాలు చూశాం. మీరు ఇలా మాట్లాడ్డం...

మాకేం ఆశ్చర్యమనిపించడం లేదు. తప్పు మీరు చేయడం.. నెపాన్ని మా మీద నెట్టడం మీకు అలవాటేగా...? వివేకా హత్య కేసులో సీబీఐ ఎంక్వైరీ వద్దని జగన్ ఎందుకు డిమాండ్ చేశారనే దానికి సమాధానం చెప్పి.. ఆ తర్వాత కల్తీ లిక్కర్ వ్యవహారం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తే బాగుంటుంది" అని పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు.

## వైసీపీ నేతలపై బాలకృష్ణ ఫైర్... అధికారం కోసమే కొత్త నాటకాలు!

వైసీపీ నేతలు మళ్లీ అధికారంలోకి రావాలనే ఆశతో పనికిమాలిన ప్రసంగాలు చేస్తున్నారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ఏమాత్రం అభివృద్ధి చేయని వారు, ఇప్పుడు కొత్తగా పీపీపీ మోడల్ పై నాటకాలు ఆడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామంలో పర్యటించిన ఆయన, అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాలకృష్ణ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో హిందూపురం నియోజకవర్గం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. "వైసీపీ నేతలు కేవలం అధికారంపై యావతోనే ఉన్నారు. అప్పట్లో వైద్య కళాశాలల అభివృద్ధికి వారు చేసిందేమీ లేదు. ఇప్పుడు మాత్రం అధికారంలోకి రావాలనే ఉబలాటంతో ఏవేవో ఊహించుకుంటూ మాట్లాడుతున్నారు" అని బాలకృష్ణ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిని, ముఖ్యంగా వైద్య విద్యా సంస్థలను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆయన ఆరోపించారు. తన లక్ష్యం హిందూపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమేనని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామానికి చేరుకున్న బాలకృష్ణకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో పలువురు స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## విశాఖకు గూగుల్... రాష్ట్ర చరిత్రలో ఇది ఒక మైలురాయి

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో కార్యకలాపాలు ప్రారంభించడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక మైలురాయి అని టీడీపీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి వల్లే గూగుల్ వంటి ప్రపంచస్థాయి సంస్థలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో మైక్రోసాఫ్ట్ ఎలాంటి కీలక పాత్ర పోషించిందో, ఇప్పుడు విశాఖపట్నం విషయంలో గూగుల్ అదే తరహా విప్లవాత్మక మార్పు తీసుకురానుందని ఆయన అన్నారు. రూ.55 వేల కోట్ల భారీ పెట్టుబడితో గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ క్లస్టర్, దక్షిణాసియాలోనే అతిపెద్దదిగా నిలవనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠ ఇనుమడించడంతో పాటు, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సింగిల్ విండో క్లియరెన్స్, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం వంటి చర్యల ఫలితంగానే గూగుల్, టీసీఎస్, యాక్సెంచర్ వంటి సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని రవిచంద్ర వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేని పెట్టుబడులను, తమ కూటమి ప్రభుత్వం కేవలం 16 నెలల కాలంలోనే రాష్ట్రానికి తీసుకువచ్చిందని, ఇది సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల సమర్థ నాయకత్వానికి నిదర్శనమని ఆయన ప్రశంసించారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రభుత్వం ఒక్కో ప్రాంతానికి ఒక్కో పారిశ్రామిక గుర్తింపు ఇస్తోందని రవిచంద్ర తెలిపారు. ఇందులో భాగంగానే విశాఖను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెక్ హబ్‌గా, అమరావతిని క్వాంటం వ్యాలీగా, తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలు రాష్ట్ర అభివృద్ధికి నాంది పలుకుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యము
## పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 12**

నరసరావుపేట ప్రకాశ్ నగర్‌లోని వరబాబు హాస్పిటల్‌లో ఆధునిక ల్యాప్రోస్కోపీ, ఎండోస్కోపీ, కొలనోస్కోపీ పరికరాలను ఆదివారం నాడు పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీ కృష్ణదేవరాయలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలాని పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యమని వైద్యశాల ప్రతినిధులు తెలిపారు.



# ప్రతి ఇంటికి సోలార్ వెలుగులు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం - ఏఎంసీ చైర్మన్ రమేష్





**పెన్ పవర్, అక్టోబర్ 12, సంతమాగులూరు**

రాబోయే కాలంలో విద్యుత్ వినియోగం కన్నా సౌర విద్యుత్ ఉపయోగపడుతుందని, ఇంధన వ్యయం పెరుగుతున్న నేపథ్యంలో భావితరాలకు సోలార్ ఎనర్జీ అన్ని రంగాలలో ప్రాముఖ్యం కానున్నదని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ అన్నారు. సంతమాగులూరు మండలంలోని పుట్టావారి పాలెం లో సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీ కార్యాలయాన్ని మండల టీడీపీ నాయకులు చెవూరి వాసురెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, ఏల్చూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నారదాసు శ్రీను బాబులతో కలసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్ మాట్లాడుతూ ఇంధన వ్యయం దినదినం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు సోలార్ ఎనర్జీ మీదనే ఆధారపడిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ఎనర్జీ కి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నాయని తెలిపారు. సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సోలార్ వెలుగులు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతి ఇంటికి రూపాయి ఖర్చు లేని సోలార్ ఎనర్జీకి ప్రోత్సహించేందుకు సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. పొట్ట వారి పాలెం లో ఏర్పాటు చేసిన సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీస్ కార్యాలయం ద్వారా సంతమాగులూరు మండలం తో పాటు పరిసర మండలాల కూడా సోలార్ ఎనర్జీ సేవలు విస్తరించనున్నాయని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేదల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తుందని చేవూరు వాసు రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గాన్ని సోలార్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల కృషి చేస్తున్నారన్నారు. సంతమాగులూరు మండలంలోని మామిళ్ళపల్లి, కుందుర్రు,బల్లికురవ మండలం రామాంజనేయ పురం పరిసర గ్రామాల పరిధిలో 1500 ఎకరాల విస్తీర్ణంలో దేశంలో మరెక్కడా లేనివిధంగా సోలార్ పరికరాల ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ సోలార్ ఎనర్జీని సద్వినియోగం చేసుకొని విద్యుత్ బిల్లుల భారం నుండి ఉపశమనం పొందాలని వారు తెలిపారు. కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీని అందజేస్తున్నాయని వివరించారు. ఒక్కో ఇంటి సోలార్ ఎనర్జీ కనెక్షన్ కు రూ 60000 నుండి 78 వేల వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు. పొట్ట వారి పాలెం కేంద్రంగా ఏర్పాటు అయిన సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీస్ కార్యాలయం ద్వారా ఒక కిలో వాట్ నుండి మెగా కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేయగల పరికరాల అమర్చే చేసే సామర్థ్యం ఉన్న సంస్థ అని తెలిపారు. పుట్ట వారి పాలెంలో సోలార్ ఎనర్జీస్ కార్యాలయం ని ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన నాగమల్లి గురుమూర్తి శ్రీనివాసు, బీద వాసు గంధ్రు రామిరెడ్డి లను నేతలు అభినందించారు.

**10 సంవత్సరాల పాటు ఉచిత సర్వీస్ సేవలు - సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీస్ ..:** సన్లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీ సమస్త పుట్ట వారి పాలెం లో అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో ప్రారంభిస్తున్నామని తమ సంస్థ ఒక కిలో వాట్ నుండి 1000 మెగా కిలో వాట్స్ వరకు విద్యుత్ ఉత్పత్తి పరికరాలను అమర్చగలదని తెలిపారు. తమ సంస్థ ద్వారా ఏర్పాటు చేసుకున్న సూర్య ఘర్ లబ్ధిదారులకు 10 సంవత్సరాల పాటు ఎటువంటి రుసుము లేకుండా ఉచిత సేవలు అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సంస్థ ద్వారా ఏర్పాటు చేసుకున్న సూర్యాకర్ ఎనర్జీ ప్లేట్లకు 25 సంవత్సరాల సుదీర్ఘపు గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కామాను సంప్రదించిన వినియోగదారులకు అన్ని రకాల సాంకేతిక సహకారం పూర్తిగా అందజేయడం జరుగుతుందని సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీ సిబ్బంది తెలిపారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారుల సమస్యలను తెలుసుకునే ప్రత్యేక వ్యవస్థ కూడా తమ దగ్గర ఉన్నదని వారు తెలిపారు. పుట్ట వారి పాలెం కార్యాలయంలో వినియోగదారుల సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక కౌంటర్ ను కూడా ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. అందుబాటులో ఉన్న సోలార్ ఎనర్జీ సేవలను మండలంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిపర్తి రామకృష్ణ, మండలంలోని రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రవీంద్ర బాబు జన్మదిన వేడుకలు...




**పెన్ పవర్,గుంటూరు, అక్టోబర్, 12**

జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేకల రవీంద్ర బాబు జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,ఇతర ముఖ్య నేతలు పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కామెంట్స్ గత నలభై సంవత్సరాలు గా చిరంజీవి అభిమానిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. జనసేన పార్టీకోసం కూడా రవీంద్ర బాబు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేకల రవీంద్ర బాబు జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,ఇతర ముఖ్య నేతలు పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కామెంట్స్ గత నలభై సంవత్సరాలు గా చిరంజీవి అభిమానిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. జనసేన పార్టీకోసం కూడా రవీంద్ర బాబు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారు. మెగా స్టార్ చిరంజీవి స్ఫూర్తి తోనే రక్తదానం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు టీచర్లను నియమించాలి



**పెన్ పవర్ చల్లపల్లి అక్టోబర్ 12**

నాలుగు నెలలుగా వృక్ష,జంతు శాస్త్రాల బోధనకు టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు చల్లపల్లి మండలం,పురిటి గడ్డ ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వెంటనే టీచర్లను నియమించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్ విద్యార్థులను సురేష్ బాబు కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పురిటిగడ్డ హై స్కూల్ ప్లస్ లో దాదాపు 20 మంది విద్యార్థులు బైపిసి గ్రూపులో ఉన్నారని,వారికి నాలుగు నెలలుగా బొటనీ, జువాలజీ బోధించడానికి టీచర్లు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు కళాశాలలో ఫీజులు కట్టలేక ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ లో చేరిన నిరుపేద విద్యార్థులకు బైపిసి లో ముఖ్యమైన సబ్జెక్టులు బోధించడానికి టీచర్లు లేకపోవడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. బైపిసి ద్వారా వైద్య విద్య,ఇతర కోర్సులు చదువుదామని ఆశ పడి హై స్కూల్ ప్లస్ ద్వారా బైపీసీ గ్రూపులో చేరిన విద్యార్థుల భవిష్యత్ ఆలోచిస్తుంటే చాలా బాధ కలుగుతుందన్నారు.మెగా డిఎస్సీ ద్వారా పిజిటి పోస్టులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేదన్నారు.నిరుపేద విద్యార్థుల ఆశలను అడియాసలు చేయకుండా ప్రభుత్వం వెంటనే హైస్కూల్ ప్లస్ కు పూర్తి స్థాయిలో టీచర్లను కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

## తురకపాలెం లో జరిగిన ఆకస్మిక మరణాలకు ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాము..మంత్రి పెమ్మసాని...

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 12**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందిస్తూ మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం అందజేశారు. బాధిత కుటుంబాల తరఫున జరిగిన నష్టాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేసింది. పెమ్మసాని కామెంట్స్.. తురకపాలెంలో దురదృష్టవశాత్తు కొన్ని మరణాలు సంభవించాయి. మెలియోయిడోసిస్ వ్యాధి అనేది తెలియకుండా వ్యాపించింది. దానివల్లే ఈ మరణాలు సంభవించాయి. ప్రత్యేకమైన నిపుణులను ఈ ప్రాంతంలో బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి, పరీక్షించడానికి తీసుకురావడం జరిగింది. వైద్యాధికారుల పర్యవేక్షణలో 61వేల పరీక్షలు జరిగాయి. గుంటూరు జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయించి, చికిత్సలు అందజేశాం.మీకు ఏమాత్రం జ్వరంగాని, మరి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా జి జి హెచ్ లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం తరఫునుంచి బెడ్స్, వాటర్, మెడిసిన్స్ అని సౌకర్యాలు ఏర్పాటు చేసాం.అడిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేసింది. మరణించిన కుటుంబాలలో చాలావరకు కుటుంబ పెద్దలు, మధ్య వయస్కులు కూడా ఉన్నారు. ఇంకేదైనా ఉద్యోగ, ఉపాధి సహకారం కావాలన్నా గాని మేము పరిష్కరించేలా చూస్తాము. ఎమ్మెల్యే రామాంజనేయులు కామెంట్స్.తురకపాలెం తరహాలో అనారోగ్యాలు ప్రబలినప్పుడు కంటికి



రెప్పలా ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉంది. ఆరోగ్యంపై అవగాహన లేక కొందరు ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి, డయాగ్నోసిస్ ఆలస్యం కావడం వలన పరిస్థితి చేయి జారిపోయిన ఘటనలు ఏర్పడ్డాయి. కొద్దిరోజుల క్రితమే మరో మహిళ కూడా ఈ తురకపాలెంలో మరణించడం జరిగింది అయితే, ఆమె వేరే అనారోగ్య కారణాల వల్ల చనిపోయినప్పటికీ మానవతా దృక్పథం కొద్దీ ఆమెకు కూడా సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నాము. అనారోగ్య సమస్యలు ఇక్కడ ప్రజలినప్పుడు రాష్ట్రస్థాయి నుంచి నిపుణుల నేతృత్వంలో పర్యవేక్షణ, కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము.మా ఈ ప్రయత్నానికి అన్ని రకాలుగా సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సమావేశంలో కలెక్టర్ తమీం అన్సారియా , ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , డిఎంహెచ్ఓ రోజా , నియోజకవర్గ అబ్జర్వర్ వందనాదేవి , ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 12**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు నగరంలోని ఏసీ కళాశాల ఆడిటోరియం నందు మానవతా స్వచ్ఛత సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల, బాలికలకు నమ్ము – 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. బాలిక ఒక కుటుంబానికి మాత్రమే కాదు, దేశానికే గర్వకారణం. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి. విద్య, భద్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం. ఈ నాలుగు స్తంభాలపై ప్రతి బాలిక భవిష్యత్తు నిలబడాలన్నారు. మహిళా సాధికారత దిశగా ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న అమ్మఒడి, విద్యాకానుక, మహిళా పోలీస్ స్టేషన్లు వంటి పథకాలను ఆమె ప్రస్తావిస్తూ,ప్రతి బాలికకు రక్షణ, ప్రోత్సాహం కల్పించడం ప్రభుత్వ బాధ్యత, సమాజ ధర్మం” అని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో బాలికల హాజరు పెరుగుతుండటం, క్రీడలు, సైన్స్, టెక్నాలజీ రంగాల్లో బాలికల ప్రతిభ వెల్లివిరియటం సంతోషకరమని తెలిపారు. అనంతరం.. 18వ డివిజన్‌లోని మొహిద్దిన్ పాలెం దర్గా వద్ద జరిగిన గ్యార్మీ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించి, భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అదే మాదిరిగా 20వ డివిజన్ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ కుమారుని వలీమా వేడుకకు హాజరై నూతన వధూవరులకు మొక్కను బహూకరించి ఆశీస్సులు అందించారు. అనంతరం శ్రీరామ్ నగర్ 1వ లైన్ నందు పాలకీటి సుబ్బారావు కొత్త గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలుపగా, శ్యామల నగర్ సంతోషి మాత దేవస్థానంలో జరిగిన వివాహ రిసెప్షన్‌లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి మొక్కను బహూకరించారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన సమావేశం జరిగింది..





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 12.**

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజ్ కామెంట్స్. స్వాతంత్ర్య కాలం నాటి నుండే స్వదేశీ ఉద్యమం ఉంది. గత పాలకులు అవినీతికి పాల్పడటం, అధికారం కోసం పని చేయడం, నేర మయ రాజకీయాలు చేస్తూ వచ్చారు. ఆత్మనిర్భర్ భారత్” – మన దేశాన్ని స్వయం సమృద్ధిగా, స్వయం ఆధారితంగా మార్చే ఉద్యమం. ప్రతి గ్రామం, ప్రతి రైతు, ప్రతి యువకుడు స్వయం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. దేశం అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది – మనం ఆత్మనిర్భర్ అయితేనే భారత్ ఆత్మనిర్భర్ అవుతుంది. స్వయం సమృద్ధిని సాధించడానికే ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమం చేపట్టాం. స్వదేశీ వస్తువులను వినియోగిస్తే వికసిత భారత్ 2040 నాటికే సాధ్యమవుతుంది. బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ కామెంట్స్. భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తున్న తరుణంలో మన దేశంపై ఆంక్షలు విధిస్తున్నాయి. తొంభై రోజుల పాటు ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమం నిర్వహిస్తాం. ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశారని షర్మిలా అంటున్నారు. ప్రజలు చెల్లించే పన్నులు ద్వారానే ఆరోగ్య శ్రీ అప్పుడు ఇప్పుడు అమలు చేస్తున్నారు. నిర్వీర్యం చేసినట్లు చెప్పడం సత్యదూరం. కోటి అరవై మూడు లక్షల మందికి ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఆరోగ్య శ్రీ అందిస్తున్నాం. గత ప్రభుత్వం 1800 కోట్ల ఆరోగ్య శ్రీ బకాయిలు పెట్టింది. మెడికల్ కాలేజ్ ల పిపిపి మోడల్ పై శాసన మండలిలో చర్చిద్దామన్న వైసిపి పారిపోయింది. దమ్ము ధైర్యం లేని వ్యక్తులు ప్రజలు రెచ్చగొడుతున్నారు. శాసన సభ ,మండలిలో చర్చించేందుకు వైసిపి అలీబాబా నలభై దొంగల బృందం సిద్ధామా. తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈవిలేఖరుల సమావేశంలో సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ర శివన్నారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లా కార్యాదర్శి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కొనసాగుతున్న టాస్క్ ఫోర్స్ బృందం..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 12.**

ఉదయం సుమారు 09:30 గంటల సమయంలో పెద్దకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని గల వెనిగండ్ల గ్రామం శివారులోని పొలాల మధ్యలో కోడి పందాలు నిర్వహిస్తున్నారు అని టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారాన్ని ఎస్ బి సీఐ అలహరి శ్రీనివాస్ ద్వారా ఎస్పీ కి తెలియపరచి, ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దకాకాని స్టేషన్ ఎస్సై మీరాజ్ తో కలసి రైడ్ చేయగా కోడిపందాలు ఆడుతున్న 5 మంది వ్యక్తులు, 2 కోళ్లు, 38 కోళ్లకు కట్టే కత్తులు, 7 సెల్ ఫోన్లు, 17 ద్విచక్ర వాహనాలు, రూ.10,600/- నగదు సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

పట్టుబడిన పందెం రాయుళ్ళు..

1).సైదా సన్నాఫ్: మస్తాన్ సాహెబ్, వసంత రాయపురం, గుంటూరు.

2)మలిడి. కుమార్ సన్నాఫ్: రామకృష్ణ, పాత గుంటూరు.

3).సలీం సన్నాఫ్: మస్తాన్ వలి,చినకొండ్రు పాడు, ప్రత్తిపాడు.

4)మెల్ల. శివ సన్నాఫ్: లక్ష్మీనారాయణ, డొంక రోడ్డు, గుంటూరు.

5)జి.రాకేష్ సన్నాఫ్:నెహ్రు, పాత గుంటూరు. సదరు కోడిపందాలను రవికాంత్, పాత గుంటూరు అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిందని, విచారణ జరిపి అతనిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనపై టాస్క్ ఫోర్స్ సిబ్బందితో ప్రత్యేక దాడులు ఇకనుండి నిరంతరం జరుగుతాయని ఎస్పీ తెలిపారు.

## వాడరేవు బీచ్ విషాదం పై ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దిగ్భ్రాంతి



**చీరాల, పెన్ పవర్ ,అక్టోబర్ 12**

చీరాల మండలం వాడరేవు బీచ్‌లో జరిగిన దుర్ఘటనలో ఐదుగురు యువకులు మృతి చెందడం పట్ల చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల్లో ఇద్దరు వడ్డె సంఘానికి చెందిన యువకులు ఉండటం విచారకరమని ఆయన అన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఘటనపై సమాచారం అందిన వెంటనే జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్‌లతో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. కుటుంబాలకు తగిన సహాయ సహకారాలు అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

## పేటలో జగ్గురోతి వారి మనవరాలు దివ్యశ్రీ పుష్పాలంకరణ వేడుక వైభవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 12**

చిలకలూరిపేట : పట్టణానికి చెందిన జగ్గురోతి లక్ష్మణరావు, సీతమ్మ దంపతుల మనవరాలు, చిరంజీవి దివ్యశ్రీ యొక్క పుష్పాలంకరణ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యాన్ని పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలో ఉన్న జంపనిభాస్కర్ కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**ముఖ్య అతిథిగా మండలనేని చరణ్ తేజ**

ఈ వేడుకకు ప్రముఖులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మండలనేని చరణ్ తేజ విచ్చేసి దివ్యను ఆశీర్వదించారు. ఆయనతో పాటు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ కూడా పాల్గొని చిన్నారి దివ్యశ్రీ కు శుభాకాంక్షలు తెలిపారు.జనసైనికులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై దివ్యను ఆశీర్వదించారు. జగ్గురోతి కుటుంబ సభ్యులు, బంధువులు, జనసైనికులు, పలువురు ప్రముఖుల సమక్షంలో దివ్య యొక్క పుష్పాలంకరణ వేడుక కనుల పండువగా జరిగింది. ఈ వేడుక ద్వారా దివ్యశ్రీ కు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.





# ఉపాధ్యాయ వృత్తి అంటే నిత్యం అభ్యాసం.. అవగాహన.. ఆచరణ

**నూతన టీచర్లు తమ వంతుగా సమాజప్రగతికి తోడ్పడాలి.**

**ఇచ్చిన మాట నిలుపుకోవడంలో కూటమిప్రభుత్వానిది ఎప్పుడూ పై చెయ్యే**

**మెగా డీఎస్సీ హామీని ఆచరణసాధ్యం చేసిన ఘనత చంద్రబాబు, లోకేశ్ లదే**

**కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక చంద్రబాబు పెట్టిన తొలి సంతకం విలువ 15,947 ఉపాధ్యాయ ఉద్యోగాలు**

**నియోజకవర్గం నుంచి డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులతో సమావేశమైన మాజీమంత్రి ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 12 :**

విద్యాబోధనతో పాటు ప్రగతిలో భాగమైన సమాజసేవలో కూడా ఉపాధ్యాయులు భాగస్వాములై రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీకి నియోజకవర్గం నుంచి ఎంపికైన అభ్యర్థులతో ప్రత్తిపాటి ఆదివారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో అభ్యర్థులతో మాట్లాడిన ఆయన వారికి విలువైన సూచనలు చేసి, మీడియాతో మాట్లాడారు. మెగా డీఎస్సీ నిర్వహణ అడ్డంకుల్ని లోకేశ్ సమర్థత.. పట్టుదలతో అధిగమించారు. వైసీపీ నేతలు దురుద్దేశంతో డీఎస్సీ ని అడ్డుకోవడానికి అనేక కుట్రలు చేశారని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని చివరకు న్యాయస్థానాల్లో తప్పుడు కేసులు వేసి, ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలనుకున్న వేలాది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. మెగాడీఎస్సీ నిర్వహణకు వైసీపీ సృష్టించిన అడ్డంకుల్ని, న్యాయపరమైన చిక్కుల్ని మంత్రి లోకేశ్ సమర్థత, పట్టుదలతో అధిగమించారన్నారు. ఎన్నికల హామీ అమల్లో భాగంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైలుపై తొలిసంతకం చేసి, తన చిత్తశుద్ధిని చాటారని, దాన్ని ఆచరణ సాధ్యం చేయడంలో ప్రభుత్వం ఎంతో కసరత్తు చేసిందన్నారు. ఇటీవల పూర్తైన మెగాడీఎస్సీకి ఎంపిక కాని అభ్యర్థులు నిరుత్సాహపడకుండా, ప్రభుత్వం వచ్చేఏడాది జనవరిలో నిర్వహించే డీఎస్సీలో తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. నవంబర్ లో టెట్.. జనవరిలో మరో డీఎస్సీ..అనంతరం ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్న మంత్రి లోకేశ్ ప్రకటనపై నిరుద్యోగ అభ్యర్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. విద్యాశాఖలో ఏటా ఖాళీల భర్తీతో పాటు.. ఐటీ శాఖద్వారా లక్షలాది ఉద్యోగాల కల్పన దిశగా మంత్రి లోకేశ్ వేగంగా అడుగులు వేస్తున్నారన్నారు.

**ఉపాధ్యాయ వృత్తి అంటే నిత్య అభ్యాసం.. అవగాహన.. ఆచరణ**

కొత్తగా ఉపాధ్యాయవృత్తిలోకి అడుగుపెడుతున్న వారు.. ప్రభుత్వ నిర్ణయాలు, ఆశయాలకు అనుగుణంగా సమాజప్రగతికి పాటుపడాలని, విద్యాబోధనతో పాటు.. సమాజసేవలో భాగస్వాములై రాష్ట్ర పునర్నిర్మాణంలో తమవంతు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఓర్పు, సహనంతో విద్యార్థుల్ని తీర్చిదిద్ది.. వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని, తద్వారా రాష్ట్ర ప్రగతి ఉపయోగపడే నూతన తరాన్ని తయారుచేయాలని ప్రత్తిపాటి నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ఉద్యోగం వచ్చింది..ఇక విశ్రాంతిగా గడిపేద్దామనే ఆలోచన మనసులోకి రానివ్వవద్దని,.. ఉపాధ్యాయ వృత్తి అంటే నిత్యం అభ్యసన.. అవగాహన.. ఆచరణ అనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు తదితరులున్నారు.

# లబ్ధిదారులు టిడ్కో గృహాల్లో నివాసముండాల్సిందే

**ఇళ్లు పొంది నివాసం లేకుంటే.. అవి వారికి అవసరం లేదనే భావిస్తాం.**

**అర్హులైన ఇతరులకు కేటాయించి, వారి సొంతింటికల నిజం చేస్తాం.**

**గృహాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా పోలీస్ సిబ్బంది గస్తీ పెంచాలి.**

**టిడ్కో గృహల వద్ద సీఎస్సార్ నిధులతో ఏర్పాటుచేసిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు.**




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 12**

చిలకలూరిపేట: టిడ్కో గృహ సముదాయాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి వీల్లేదని, నివాసం ఉండేవారికి అవసరమైన అన్ని మౌలికవసతులు కల్పించామని, ఇళ్లు పొందిన వారు గృహాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. 5,520 ఇళ్లల్లో నివాసముండే వారికి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల.. సచివాలయ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ కూడా అందుబాటులోకి రానున్నట్టు ఆయన చెప్పారు. సీఎస్సార్ నిధుల కింద ఓ.ఎన్.జీ.సీ సంస్థ సహకారంతో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఆసిస్ట్ ఎన్టీఆర్ నగర్లో (టిడ్కో గృహాల వద్ద) ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు.

**ఇళ్లు పొందిన వారు విధిగా 6 నెలలైనా నివాసముండాలి..లేకుంటే ఇతరులకు కేటాయిస్తాం**

టిడ్కో గృహాల్లో ఉండేవారు క్రమశిక్షణతో ఉండాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, తమ చుట్టుపక్కల అసాంఘిక కార్యకలపాలకు తావులేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. గృహాలు పొంది నివాసం ఉండనప్పుడు వారికి కేటాయించిన ఇళ్లను, అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని, ఈ సమస్యపై ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడి, మంత్రి నారాయణతో కూడా చర్చించనానని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో నివాసముండాలని చెప్పినప్పుడు కొన్నిరోజులు నివాసముండి వదిలేస్తున్నారన్నారు. అలా కాకుండా విధిగా 6 నెలలు నివాసమున్నట్టు అధికారులు గుర్తిస్తేనే లబ్ధిదారులు తమ ఇళ్లల్లో ఉంటున్నట్టు నిర్ధరిస్తామన్నారు. టిడ్కో గృహాల్లో నివాసముండే వారు.. ప్రశాంతంగా సంతోషంగా ఉండేలా అన్నిచర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. నివాసాల వద్ద పోలీసుల గస్తీ కూడా ఏర్పాటు చేశామని ఎవరూ భయపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టిడ్కో గృహ సముదాయం నుంచి యూటీ వరకు త్వరలో ఆర్ %ఇ% బీ రోడ్డు కూడా వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్లు జె. కృష్ణ హరీష్, ఎం . విష్ణుప్రియ, స్థానిక నాయకులు, అసిస్ట్ మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు. సురక్షితమైన తాగునీటిని అందించడానికి అసిస్ట్ మరియు ఓ ఎన్ జి సి చేపట్టిన ఈ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజల ఆరోగ్యమే సమాజ బలం

**నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 12**

నరసరావుపేట పెద్ద చెరువు తొమ్మిదో లైన్‌లోని బీసీ కమ్యూనిటీ హాల్‌లో కెజిఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు నార్ల ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నాడు నిర్వహించారు. ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ కొల్లి కృష్ణ చైతన్య ఈ శిబిరంలో రోగులను పరిశీలించారు. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో మొత్తం 127 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైన సూచనలు, మందులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు నార్ల మారుతి బాబు మాట్లాడుతూ, శిబిరానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, తెలుగు దేశం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, గట్టుపల్లి సత్యనారాయణ, బండారుపల్లి విశ్వేశ్వరరావు, బసవేశ్వరరావు, వేముల బాలు, మడక ప్రసాద్, కావూరి శ్రీనివాసరావు, మొగలిపువ్వు లక్ష్మీ, షేక్ అఖిల, అంబటి రేణుక, గాడిపర్తి సురేష్, రెహమాన్, షేక్ మన్నన్ షరీఫ్, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, సయ్యద్ భాష, అర్జున్, షేక్ సుభాని, భాష, రంగమ్మ, మస్తాన్వలి, ఎస్ ఎన్ ఎస్ బుజ్జి, కత్తి రఫీ, వంకాయలపాటి రవి, పొడపాటి బ్రహ్మయ్య, ఈదర శ్రీనివాసరావు, జాస్తి బాబు, గుత్త వెంకటేశ్వర్లు, బండారుపల్లి శ్రీనివాసరావు, తిరుమలకొండ మంగ, గురవయ్య, ఎస్ ఎన్ ఎస్ జానీ, హనుమత్ ప్రసాద్, తాళ్లూరి సత్యనారాయణ, తన్మయ్ సుబ్బారావు, కన్యాదార రాజు, బడే బాబు, మస్తాన్వలి, వనమా శివ, బంగారం, ఖాసిం, హరికృష్ణ, డి జె శివ, ఏ టి ఎం మంజూరు, ఆవుల రమణ, కోర్నపాటి సంజీవరావు, దమ్ముటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే వారిపై ప్రత్యేక డ్రైవ్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు...

**ఎస్పీ వకుల్ జిందాల్..**





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 12.**

గుంటూరు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, నిన్న (11.10.2025) రాత్రి జిల్లా వ్యాప్తంగా. ప్రత్యేక డ్రైవ్(స్పెషల్ డ్రైవ్)" నిర్వహించి, రాత్రి సమయాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, అనవసరంగా రోడ్లపై తిరుగుతూ ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని, "టౌన్ న్యూసెన్స్ యాక్ట్(టౌన్ న్యూసాన్స్ యాక్ట్)" ప్రకారం మొత్తం 106 మందిపై 104 కేసులు నమోదు చేసి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించినారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, రాత్రి వేళల్లో జరిగే చట్టవ్యతిరేక చర్యలను నిరోధించడం ఈ ప్రత్యేక డ్రైవ్ యొక్క ఉద్దేశ్యం. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ.. మద్యం సేవించి రాత్రి వేళల్లో రోడ్లపై తిరగడం వలన గొడవలు, అల్లర్లు, దొంగతనాలు మరియు ఇతర నేరాలు జరగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రజలు రాత్రి సమయాల్లో అనవసరంగా బయట తిరగకుండా ఉండాలి. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై టౌన్ న్యూసాన్స్ యాక్ట్" ప్రకారం కేసులు నమోదు చేసి,కఠినంగా వ్యవహరిస్తాం. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీ విధులను బలోపేతం చేసి, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణలు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్ ఉన్నవారు ఏవైనా సంఘటనల్లో పాల్గొంటే, కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు.

ప్రజలకు విజ్ఞప్తి : మీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్నవారు గానీ, ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యక్తులు గానీ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు. గుంటూరు జిల్లా పోలీస్ బృందం రాత్రి గస్తీలను మరింత ముమ్మరం చేసి, జిల్లా ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఎస్పీ తెలిపారు.

# సమాచార హక్కు చట్టం అమలుతో పాలనలో కీలక మార్పులు









**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 12**

ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని తహసీల్దార్ వి. పుల్లారావు, డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి లు అన్నారు. సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పొన్నలూరు మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వి.పుల్లారావు, డి.టి. స్రవంతి లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ, సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. పారదర్శకమైన పాలనకు ఆర్టిఐ ఉపయోగ పడుతుందన్నారు. పాలనలో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడం కోసం సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చిందని, తద్వారా పాలనలో కీలక మార్పులు వచ్చాయని అన్నారు. ఈ చట్టం అమలు కాకముందు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు ఎలాంటి సమాచారం అందేది కాదన్నారు. కానీ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పాలనలో పారదర్శకతను అమలు చేసేందుకు సమాచార హక్కు చట్టం కీలక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ప్రజలకు జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత, జవాబుదారితనం, పెరుగుతుందని అన్నారు.సమాచార హక్కు చట్టం సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు జవాబుదారితనంతో పని చేస్తాయని గుర్తు చేశారు. ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు.ప్రముఖ జర్నలిస్టు ఆర్టిఐ ప్రచార సమితి ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఇంచార్జ్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలుకు ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కర్ణ కోటిరెడ్డి,రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వాడరేవు తీరంలో విషాదం

### – ముగ్గురు విద్యార్థుల మృతి, ఇద్దరి గాలింపు కొనసాగుతోంది





**చీరాల, పెన్ పవర్ , అక్టోబర్ 12**

చీరాల మండలం వాడరేవు సముద్ర తీరంలో ఆదివారం విషాదం నెలకొంది. సముద్ర స్నానానికి దిగిన ఐదుగురు యువకులు అలల తాకిడికి గల్లంతయ్యారు. వారిలో ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సెలవు దినం కావడంతో వాడరేవు తీరాలకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ క్రమంలో అమరావతి విట్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు స్నేహితులతో కలిసి వాడరేవు తీరానికి విచ్చేశారు. వారిలో సాకేత్, సాయి మణిదీప్, జీవన్ సాత్విక్ లు సముద్రంలోకి దిగగా, ఒక్కసారిగా ఎగసిన అలల తాకిడికి గల్లంతయ్యారు. స్థానిక మత్స్యకారులు, గజ ఈతగాళ్లు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయత్నాలు విఫలమయ్యాయి. కొద్ది సేపటికి ముగ్గురి మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. మరో ఇద్దరు యువకులు %--% విద్యార్థి సోమేష్, చీరాలకు చెందిన గౌతమ్ – ఇంకా కనిపించలేదు. వీరి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఎస్పీ ఉమామహేశ్వర్ ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని, స్థానిక పోలీసు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీరప్రాంత భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# నేడు శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా దేవకి ప్రమాణ స్వీకారం

### – దేవకి అంటే ఓ బ్రాండ్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 12**

జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు, జనసేన రాష్ట్ర నాయకులు దేవకి వెంకటేశ్వర్లు సోమవారం శ్రీశైల దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. జనసేన పార్టీలో దేవకి వెంకటేశ్వర్లు చేరికతో రాష్ట్ర, జిల్లాలోనీ ప్రజలు, జనసేన శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఇప్పటికే నెలకొంది. ఆర్యవైశ్యులు, ఇతర ఏ పార్టీకి చెందిన ప్రజలైన దేవకి వెంకటేశ్వర్లు ను సమస్య పరంగా ఆశ్రయిస్తే ఆ సమస్యపై స్పందించే వ్యక్తిగా ఈ ప్రాంతంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. అందుకే " దేవకి అంటే ఓ బ్రాండ్" గా పేరు తెచ్చుకున్నారు. శ్రీశైల దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ఆర్యవైశ్యులు దేవకి సుబ్రమణ్యం, దేవకి శ్రీనివాసులు, రాచపుటి వెంకటేశ్వర్లు, అన్నా రంగనాయకులు, బచ్చు వెంగళరావు గుప్తా, రాచర్ల నరేష్, మునగ ఉమా శివలక్ష్మి, లక్ష్మి తదితర ఆర్యవైశ్యులు దేవకి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం



**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 12**

పొదిలి తాలూకా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. పట్టణంలోని ఎన్జీవో హోం లో ఆదివారం నాడు నాలుగవ తరగతి ఉద్యోగులు సమావేశం జరిపి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ ఎన్నికకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోమటికుంట వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా పాముల నారాయణ, ఉపాధ్యక్షులుగా కాకర్ల శ్రీనివాసులు, వై స్వర్ణలత, కార్యదర్శిగా పొదిలి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె అన్వర్ సాయి, రావెళ్ళ సంపూర్ణమ్మ, కోశాధికారిగా షేక్ షబ్బీర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి సహాయ ఎన్నికల అధికారులుగా గర్నేపూడి ఏబు, కే ఉమాదేవిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చీరాల తాలూకా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విడుదల మురళీకృష్ణ, మాజీ ఎన్జీవో సంఘం నాయకులు కే శ్రీరాములు తదితరులు కూడా పాల్గొన్నారు.

# అధికారుల మీరు రౌడీలా

### ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా గిరిజనుల స్థలాలు దున్నేస్తారా

### రాజముద్రతో ఉన్న పట్టాలు నకిలీ ఎలా అవుతాయి





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 12**

వెనుకబడిన చెంచు గిరిజనులకు 1997లో ఇంటి పట్టాలిస్తే, వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జేసీబీ లతో ఎలా కూలదోసి ఛిద్రం చేస్తారు, మీరు అధికారుల వీధి రౌడీలా అని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. ఆదివారం స్థానిక తిరుమలగిరి చెంచు కాలనిలో గిరిజనుల స్థలాలను రెవిన్యూ అధికారులు నెలమట్టం చేయడంతో, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజనులతో సమస్యను అడిగి తెలుసుకుని, వి ఆర్ ఓ ను పిలిపించి స్థలాలపై ఆరా తీశారు. 1997లో రాజ ముద్రతో సర్వే నెంబర్, హద్దులతో పట్టాలు మంజూరు చేస్తే, ఇప్పుడు నకిలీ పట్టాలు ఎందుకు అవుతాయని ప్రశ్నించారు. గిరిజన బిడ్డల హక్కు, వాళ్ళేఆ స్థలాల్లో పొజిషన్ లో వున్నారు, కొంత మంది కట్టుకున్నారు, మరి కొంతమంది ఆర్థిక ఇబ్బందితో కట్టుకోలేదు, అంత మాత్రాన చెప్పకుండా రద్దుచేస్తారా అంటు అగ్రహం వ్యక్తం చేసారు.ప్రజా సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే వస్తుంటే తహసీల్దార్ రాడు, సమాధానం ఇవ్వడు ఇదేనా అధికారుల తీరు అని అన్నారు. నిరుపేద యస్టీ గిరిజనులు ప్రశ్నించలేరని అనుకుంటున్నారేమో, నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యం చేసిన అధికారులపై జిల్లా కలెక్టర్, యస్పి లకు ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి,పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాధ్,ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి ఓబులరెడ్డి, సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి సయ్యద్ జబివుల్లా, యస్టీ జిల్లా నాయకులు రాములు నాయక్,సర్పంచ్ రామావత్ అరుణబాయి, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

### వైభవంగా గోపూజ మహా నివేదన





**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 12**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి అభిషేకోత్సవం, మహానివేదన, గోపూజ ఆదివారం అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయము నుంచి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం, ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. ఆలయ గర్భగృహం ముందు గంటల నాదం, భక్తుల హారతుల కాంతులతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది ఈ సందర్భంగా ఆలయఅర్చకులు వేదమంత్రాలు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముడిమాల నారాయణరెడ్డి, చావా సుబ్బయ్య, ఆలా లక్ష్మయ్య, ఆలయ అర్చకులు, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పొదిలిలో సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన కార్యక్రమం

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 12**

పొదిలిలో ఆదివారం నాడు సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ నిర్వహించింది. ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహసిల్దార్ షేక్ షాజీరా ప్రజలకు సమాచార చట్టం పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా చల్లా రామారావు స్వామి

### – ఫిబ్రవరి 26న బాధ్యతల స్వీకరణ



**వేటపాలెం, పెన్ పవర్ , అక్టోబర్ 12**

శ్రీశైల గాయత్రి పీఠానికి నూతన పీఠాధిపతిగా చల్లా రామారావు స్వామి నియమితులయ్యారు. ఆయన 2026 ఫిబ్రవరి 26వ తేదీన శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వేటపాలెం మండలం రావూరిపేట గ్రామానికి చెందిన చల్లా రామారావు స్వామి ఈ గౌరవభారాన్ని స్వీకరించనుండటం పట్ల ప్రాంతీయ ప్రజల్లో ఆనందం నెలకొంది. ఈ విషయాన్ని గాయత్రి పీఠం ప్రధాన కార్యదర్శి అంబా బత్తుల అండకొండ రాముడు ఆదివారం సాయంత్రం రావూరిపేట శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. అయన మాట్లాడుతూ, రామారావు స్వామి ఆధ్యాత్మిక మార్గంలో విశేష సేవలు అందించారని, గాయత్రి పీఠానికి ఆత్మీయంగా సేవలందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అదే సందర్భంలో పీఠం ఉత్తరాధికారిగా కారుపర్తి తేజేశ్వరశర్మ స్వామి నియమితులైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా చల్లా రామారావు స్వామి మాట్లాడుతూ, "శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించడం నా పూర్వజన్మ సుకృతం, దైవ అనుగ్రహం. ప్రజలకు ఆధ్యాత్మిక సేవలు అందించటం నా ధర్మం" అని అన్నారు. తరువాత ఆయన సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి మెగా వెంకటేష్, ట్రస్ట్ సభ్యులు చల్లా లక్ష్మణరావు, మహాదేవమూర్తి, బాల శంకరరావు, తారక బ్రహ్మం, సజ్జ విశ్వనాథ్, వీర రాఘవ, ప్రొఫెసర్ గౌరా భక్తుని రవిబాబు, రాహుల్ జి, బండ్ల బాబు, బట్ట మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లాన్ టెన్నిస్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా షేక్. ఖాదర్ భాష (బ్రిటీష్)

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 12**

గిద్దలూరు టెన్నిస్ కోర్టు లో ఆదివారం గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోషియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. చేయబడినది ఈ సమావేశమునకు ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి కే మోహన్ రెడ్డి అధ్యక్షత వహించగా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఎన్నికను ఏక గ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా షేక్. ఖాదర్ భాష ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా కే.రంగయ్య, ఉప కోశాధికారిగా యు. మహేష్ లను కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో టెన్నిస్ కోర్టును అభివృద్ధి చేయటం,ఉత్తమ టెన్నిస్ క్రీడాకారులను తయారు చేయుట టెన్నిస్ టోర్నమెంట్స్ నిర్వహించుట మొదలగు కార్యక్రమంల కొరకు ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించారు . ఈ సందర్భంగా డాక్టర్ జీకే మోహన్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ అభివృద్ధి కొరకు క్రీడాకారులందరూ సహకరించాలని కోరారు.

# నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

- సంక్రాంతి పండుగ తర్వాత 80 అడుగుల మేర ట్రంక్ రోడ్డు విస్తరణ
- శివారు కాలనీలలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు చర్యలు
- నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు అక్టోబర్ 12**

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు కోరారు. ఆదివారం ఒంగోలు నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా చెన్నకేశవ స్వామి లేఔట్ లో గల పార్కును పరిశీలించి వాకర్స్ కోరిన వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం రంగారాయుడు చెరువు వద్ద గల గాంధీ పార్క్ వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. గాంధీ పార్కులో గల సమస్యలను వాకర్స్ ను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగారాయుడు చెరువు వాకింగ్ ట్రాక్ మీద వాకింగ్ చేస్తున్న వాకర్స్ ను సమస్యలను అడిగి తెలుసుకున్నార ఒంగోలు నగర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వారికి తెలియజేశారు. సమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకుంటున్న చర్యలను ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన దాఖలు లేవని అన్నారు. సివియన్ రీడింగ్ రూమ్ వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, మంగమూరు రోడ్డు.. శ్రీనివాస థియేటర్ రోడ్డు విస్తరణ పనులకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ట్రంకు రోడ్డు విస్తరణ 80 అడుగుల మేర విస్తరించాలని నిర్ణయించినట్లు సంక్రాంతి పండుగ తర్వాత ఆ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కొత్తపట్నం బస్టాండ్ రోడ్డు, ట్రంకు రోడ్డు వన్ వే లేకుండా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సెంట్రల్ లైటింగ్ తో అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. శివారు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీన ఒంగోలు నగరంలో ఐదు వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత,ఒడా చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగరాజు రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ మురళీకృష్ణ, బండారు మదన్, టీవీ శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుర్రా





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 12**

మండలంలోని మాచవరం గ్రామం పాటి వెంకటేశ్వర్లు నరసమ్మ (లేట్) ఏకైక పుత్రుడు వైఎస్ఆర్ సీపీ నాయకుడు పాటి రమేష్ విజయలక్ష్మి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆశీర్వదించారు. ఆయన వెంట నెల్లూరు జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య ,పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,గణేశం గంగిరెడ్డి, యద్ల మాధవరెడ్డి, అప్పనబోయిన రాజేష్, సూరం శ్రీనివాసరెడ్డి, సూరం మురళీకృష్ణ రెడ్డి, అనంత చంద్రయ్య, కృష్ణపాటి శ్రీనివాసరెడ్డి, దండే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం, దేశ ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**ముఖ్యఅతిథిగా సావర్కర్**





**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 12**

భారతీయ సంస్కృతి , సేవా భావనకు ప్రతీగా నిలిచిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకలు మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వక్త సావర్కర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో ప్రపంచంలోని అనేక దేశాలలో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోనే వివధ మతాలను సమన్వయపరిచి జీవన విలువలు హిందుత్వంలోఉన్నాయని వివరించారు దేశ అభివృద్ధి కొరకు హిందువులు వంటి పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు సామాజిక సమానత కుటుంబ జీవన విలువలు స్వాదారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ రక్షించుటకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు ఆర్ఎస్ఎస్ దేశభక్తి సేవ క్రమశిక్షణకు ప్రత్యేకగా నిలుస్తుందని పేర్కొన్నారు భవిష్యత్తు తరాలు దేశ హితం కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు అనంతరం ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు దేశభక్తి గీతాలు అలపించారు ఈ కార్యక్రమంలో పామూరు ఖండన కృష్ణయ్య , రామ్మూర్తి, ముఖ్య అతిథులుగా కళా రత్న అవార్డు గ్రహీత ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వడ్లమాని నారాయణచారి, గుడిపాటి రామారావు, బిజెపి బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మణ్ , తిరుమలశెట్టి శేఖర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల సత్యం, హేమ సుందరం, అచ్యుతరామయ్య మరియు ఆర్ఎస్ఎస్ సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు

## హనీట్రాప్ కేసులో మార్కాపురం యువకులు అరెస్ట్

**మార్కాపురం టౌన్ పవర్ పెన్ అక్టోబర్ 12**

సంగారెడ్డి జిల్లా హుత్నూర్ పోలీస్ పరిధిలోని కోనంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మనోజ్‌కుమార్‌ను హనీట్రాప్ చేసి ?11.20 లక్షలు వసూలు చేసిన ఘటనలో ప్రకాశం జిల్లా మార్కాపురం యువకుడు సంజయ్ సహా పలువురిని సంగారెడ్డి సీసీయస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతితో కలిసి న్యూడ్ వీడియో కాల్స్ చేయించి బ్లాక్‌మెయిల్ చేసినట్లు విచారణలో తేలింది. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




## ఏమయ్యా తాటిపర్తి కూటమి వాళ్ళను నిదురపోనియ్యడం లేదుగా

**ఎమ్మెల్యే తాటిపర్తితో సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి సంభాషణలు**

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 12**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రేమతో పెద్దాయన అని పిలుచుకునే పేరు సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, ఆదివారం చెన్నంపల్లి సర్పంచ్ తమ్మినేని సత్తిరెడ్డి ఇంట జరిగిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కేపీ కొండారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తో మాట్లాడుతూ, ఏమయ్యా చంద్రశేఖర్ కూటమి ప్రభుత్వానికి నిదుర లేకుండా చేస్తున్నావు కదయ్యా, జగనన్న కోసం నువ్వు చేస్తున్నా పోరాట పటిమ వృద్యాపంలో ఉన్న మాకే ఉత్తేజపరుస్తుంది, నువ్వు గట్స్ ఉన్న నాయకుడివయ్య, నీలాంటి వాళ్ళు నన్ను అభిమానించే నియోజకవర్గానికి రావడం మా వాళ్ళు చేసుకున్న అదృష్టం అని అన్నారు.ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ యర్రగొండపాలెం అంటేనే పెద్దాయన అంటు మిమ్మల్ని గుర్తు చేసుకుంటారని, మీఅభిమానులే నాకు అండ అని మీ ఆశీస్సులు సదా ఉండాలని, మీ స్ఫూర్తితో పార్టీ కోసం, ప్రజల కోసం పాటుపడతానని అన్నారు. చాలా కాలం తర్వాత కేపీ కొండారెడ్డి యర్రగొండపాలెం రావడంతో, ఆయనను చూసేందుకు, కలిసేందుకు భారీగా అయన



అభిమానులు ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి ఒంగోలు మూర్తిరెడ్డి, సీనియర్ నాయకులు మార్తల సుబ్బారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్,పుల్లలచెరువు వైస్ ఎంపీపీ లింగం గుంట్ల రాములు, చెన్నంపల్లి సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, రాష్ట్రసోషల్ మీడియాకార్యదర్శి సయ్యద్ జబివుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## మూత పడ్డ పరిశ్రమలను తెరిపించాలి

**- ఎస్ కె మాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి**



కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 12

ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించిన గ్రానైట్ మైనింగ్ రాయల్టీ వసూలు ఒప్పందం ఉపసంహరించి గ్రానైట్ పరిశ్రమలను తెరిపించి కూలీలకు ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమేరకు ఆదివారం నాడు ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 1 నుండి గ్రానైట్ మైనింగ్ రాయల్టీ వసూలు ను ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం తీవ్ర వివాదాస్పదమవుతోందన్నారుగతంలో ఒక్కో బ్లేడుకు విధించిన రూ 27 వేలు రాయల్టీని ఒక్కసారిగా రూ 35వేలకు పెంచడం వల్ల రూ 70 వేలు , అదనంగా జిఎస్ టి రూ 12వేలు విధించడంతో ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు అక్టోబర్ 1 నుంచే పరిశ్రమలను మూసివేసినట్లు పేర్కొన్నారు. దీని ప్రభావం వల్ల ఆయా పరిశ్రమల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికులు, ముఖ్యంగా చీమకుర్తి, గ్రోత్ సెంటర్, ఒంగోలు పరిధిలో పనిచేస్తున్న వలస కూలీలు, ఆకలితో బజారున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 2,500 ఫ్యాక్టరీల్లో 25 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని, వీటిలో చీమకుర్తి పరిధిలోనే దాదాపు 1,200 ఫ్యాక్టరీలు ఉండగా, ప్రస్తుతం 15 వేలమంది వలస కూలీలు బీహార్, ఒడిశా, యుపి, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి వచ్చి ఉపాధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం కార్మిక వర్గాలపై పిడుగులా పడిందని తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నేరుగా రాయల్టీ వసూలు చేసి ఏడాదికి 450 కోట్ల రూపాయల ఆదాయం పొందుతుండగా, ఇప్పుడు ప్రైవేట్ సంస్థ చేతికి అప్పగించడం వలన ప్రభుత్వానికి మాత్రమే కాక పరిశ్రమలకూ, కార్మికులకూ భారీ నష్టం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం

ఏఎంఆర్‌కు ఇచ్చిన ఒప్పందాన్ని రద్దు చేసి, గతంలో ఉన్న విధానాన్ని పునరుద్ధరించాలని, ఫ్యాక్టరీ యజమానులతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. పనులు కోల్పోయిన కార్మికుల ఉపాధిని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా కందుకూరులో సంఘ సమావేశం

**భారీగా హాజరైన కుమ్మర శాలివాహన సంఘ సామాజిక ప్రజలు**

**ఏకగ్రీవంగా కందుకూరు నియోజకవర్గ నూతన కమిటీ ఎంపిక**





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 12:**

కందుకూరు నియోజకవర్గం మండలాల నూతన కమిటీల ఎన్నికలు ఆదివారం కందుకూరు జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దంకి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుమ్మర శాలివాహన సంఘం ఉపాధ్యక్షులు అద్దంకి సుబ్బారావు తోపాటురాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మొగిలిచర్ల సుబ్బారావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. నర్సయ్య , నెల్లూరు జిల్లా నాయకులు పెళ్లూరు శ్రీనివాసులు ఎడవల్లి వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లా మహిళా నాయకురాలు చింతకుంట రమణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మర శాలివాహన సామాజిక వర్గం నాగరికతకు నాంది పలికిందని అన్నారు నాగరికతకు ఆనవాలైన కుమ్మరి చక్రం ద్వారానే చక్రం ఉద్భవించి నాగరికతకు మార్గం చూపిందని అన్నారు ఎవరి కన్నా మనం తక్కువ కాదని మన సామాజిక వర్గం కష్టంతోపాటు తెలివితో చక్రంపై కొండ ఆకృతి తయారు చేసి అద్భుత విజ్ఞానాన్ని వేల సంవత్సరాల క్రితమే ప్రపంచానికి అందించిన ఘన చరిత్ర మనదని కొని ఆడారు. అలాంటి శాలివాహన కుమ్మర్లో నేటి సమాజంలో రాజకీయ ఆర్థిక సామాజిక చట్టసభల్లో ప్రాతినిధ్యం లేక ఆవేదన సంతన్నారని భవిష్యత్తు మన బిడ్డలకు సైతం అన్ని విధాలుగా గౌరవం అందించేందుకు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ముందుగా కందుకూరు నియోజకవర్గ శాలివాహన ఈ సందర్భంగా అందరి ఆమోదంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా అందరి ఆమోదంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు: కలికివాయి మాల్యాద్రి, గౌరవ సలహాదారులు: డా.ఉప్పుటూరి వెంకయ్య, డా. కరేటి రామరాఘవులు అధ్యక్షుడు: కలికివాయి కృష్ణ ఉపాధ్యక్షుడు: కలికివాయి నవీన్ కుమార్ కార్యదర్శి: అద్దంకి మాల్యాద్రి ట్రెజరర్: ముసిలి మడుగు కొండయ్య జాయింట్ సెక్రటరీలు: గడ్డమడుగు.ప్రదీప్,చీర్లదిన్నె.మాల్యాద్రి, నిడమనూరు భాస్కర్. ఆర్గనైజింగ్ సెక్రటరీలు: కరేటి శివ, ఆముదాలపల్లి కృష్ణ, ఆమదాలపల్లి మాల్యాద్రి కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,శాలివాహన సంఘ అభివృద్ధి కోసం కందుకూరు నియోజకవర్గ కమిటీ సమష్టిగా పనిచేయాలని, యువత ముందుండాలని పిలుపునిచ్చారు.

## వెలిశెట్టి వెంకటేశ్వర్లు కు కాపునాడు ప్రాంతీయ సదస్సు కు ఆహ్వానం

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 12**

ప్రముఖ కాపు కాపునాడు నాయకులు వెలిశెట్టి వెంకటేశ్వర్లుకు కాపునాడు ప్రాంతీయ సదస్సు ఆహ్వానం లభించింది. రాష్ట్ర , జిల్లాస్థాయి కాపునాడు నాయకులు ఆదివారం నాడు పొదిలి పట్టణంలోని వెలిశెట్టి వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి ఆయనకు ఈనెల 26వ తేదీన ఒంగోలు పట్టణంలో జరగనున్న ప్రాంతీయ కాపునాడు సదస్సు కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ముందుగా వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించారు.



## పొదిలిలో వివాహానికి హాజరైన అన్నా రాంబాబు

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 12**

పొదిలిలో ఆదివారం నాడు జరిగిన ఒక వివాహానికి మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జి అన్నా వెంకట రాంబాబు హాజరయ్యారు. పట్టణం లోని ముల్లా హట్టు గారి మదర్ వలి, షాహిరా గార్ల కుమారుడు వివాహ కార్యక్రమానికి అన్నా



రాంబాబు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు వెంట మండల వైసీపీ నాయకులు కూడా ఉన్నారు.

# ప్రజలే నిర్ణయించాలి.. రుషికొండపై పబ్లిక్ ఓపీనియన్ కు ప్రత్యేక వెబ్ సైట్



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖలోని రుషికొండపై రూ.450 కోట్లతో నిర్మించిన అత్యంత విలాసవంతమైన భవనాలను ఎలా వినియోగించాలో తేల్చుకోలేని కూటమి ప్రభుత్వం.. ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని భావించింది. గత ప్రభుత్వం ఎంతో రహస్యంగా నిర్మించిన రుషికొండ భవనాల నిర్వహణే భారంగా మారిందని కూటమి ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. పర్యాటక శాఖ పరిధిలో నిర్మించిన ఈ భవనాలు టూరిజం అభివృద్ధికి కూడా ఉపయోగపడే అవకాశం లేదని కూటమి మంత్రులు తేల్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వాటిని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది.వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలోని రుషికొండపై పున్నమి రిసార్ట్ ను తొలగించి వాటి స్థానంలో అత్యంత విలాసమైన నాలుగు భవనాలను నిర్మించారు. ఈ భవన నిర్మాణాల సమయంలోనే తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. పర్యావరణ అనుమతులు లేకుండా, కొండను తొలచి భవనాలను నిర్మిస్తున్నారని అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ, జనసేన పార్టీలు పలుమార్లు ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష నేతలుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఆయా భవనాలను సందర్శించి ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శలు గుప్పించారు. అయితే ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా అప్పటి ప్రభుత్వంలో ఉన్న వైసీపీ మొండిగా భవన నిర్మాణాలు పూర్తిచేసింది.

అత్యంత వివాదాస్పదంగా మారిన రుషికొండపై భవనాలు నిర్మాణం పూర్తయిన వెంటనే ఎన్నికలు రావడం, వాటి ప్రారంభం వాయిదా పడింది. అప్పట్లో విశాఖను పాలనా రాజధానిగా చేస్తామని ప్రకటించిన మాజీ సీఎం జగన్మోహనరెడ్డి తన క్యాంపు కార్యాలయం కోసమే ఆ భవనాలు నిర్మించారని ప్రచారం జరిగింది. అయితే కోర్టు వివాదాల వల్ల ఆ విషయాన్ని వైసీపీ బహిరంగంగా ప్రకటించలేకపోయింది. ఇక అధికారం చేతులు మారిన తర్వాత రుషికొండ నిర్మాణాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైసీపీని మరింత డామేజీ చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నించింది. అంతేకాకుండా రూ.450 కోట్లు పెట్టి ఎందుకూ పనికిరాని భవనాలను నిర్మించారని ప్రచారం చేసింది. మరోవైపు భవనాలను ఎలా వినియోగించాలనే అంశాలపై సూచనలు సలహాలు ఇవ్వాలని మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలో నాలుగు నెలల తర్వాత ఇటీవల సమావేశమైన మంత్రుల కమిటీ భవనాల వినియోగంపై చర్చించింది. ఇదే సమయంలో ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని నిర్ణయించి ప్రత్యేక వెబ్ సైట్ సిద్ధం చేసింది. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజలు తమ సలహాలు, సూచనలను %తీబంస్త్రఱఅశీఅయిఝఝుజ్ఎ.ఱఅ% అనే వెబ్ సైట్ లో నమోదు చేయొచ్చని వెల్లడించింది. ఈ నెల 17 లోగా సూచనలు పంపాలని నిర్దేశించింది ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని కీలక అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటోంది. అమరావతిలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఇదేవిధంగా ఓపీనియన్ పోల్ నిర్వహించగా, తాజాగా రుషికొండపైన అదే పంథాలో ప్రభుత్వం ముందుకెళుతోందని అంటున్నారు.

# ప్రజలు ఏం కోరుకుంటున్నారు? డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్ లో ఆసక్తికర అంశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వం నుంచి ప్రజలకు ఏం కావాలి? ఉచిత పథకాలతో సంక్షేమ పాలన సాగాలని ఎక్కువ మంది కోరుకుంటున్నారా? అభివృద్ధి పథకాలను ఆశిస్తున్నారా? అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఉండాలని అనుకుంటున్నారా? పాలకులు, ప్రతిపక్ష నేతలు, రాజకీయ విశ్లేషకుల మధ్య ఎప్పుడూ ఈ డిబేట్ జరుగుతూనే ఉంటుంది. కానీ ప్రజల తీర్పు మాత్రం చాలా డిఫరెంటుగా ఉంటుంది. అయితే ఇదే అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ మధ్య ఎక్స్ వేదికగా సాగిన సంభాషణ ఇంటర్నెట్ లో తీవ్ర చర్చకు దారితీసింది.16 నెలల క్రితం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ ఇటీవల కాలంలో పాలనా వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో పరిపాలన అంశాలపై ఎక్కువగా అధికారులపై ఆధారపడిన ఆయన ఇప్పుడు తన అనుభావాన్ని జోడించి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను కూడా ఆచరణలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన ట్వీట్ ను రీట్వీట్ చేసిన పవన్ ఆసక్తికర వ్యాఖ్యను జోడించారు.ఏడేళ్ల క్రితం 2018లో తిత్లీ తుఫాన్ వచ్చినప్పుడు శ్రీకాకుళం జిల్లాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటించగా, అప్పట్లో బాధితులతో పవన్ మాట్లాడిన ఫొటోను నాదెండ్ల మనోహర్ తాజాగా ఎక్స్ లో షేర్ చేశారు. ఈ పోస్టులో తాను ఉప ముఖ్యమంత్రి పవన్ తో మొదలుపెట్టిన ప్రయాణంపై అనుభవాలను వివరించారు. క్లిష్ట సమయాల్లో పవన్ తమను ఎలా మోటివేట్ చేశారో అందులో వెల్లడించారు. దీనిపై ఎక్స్ లో పవన్ స్పందించారు. నాదెండ్ల పోస్టును రీట్వీట్ చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు పోస్టు చేశారు.తనకు ఇప్పటికీ తుపాను బాధితులతో మాట్లాడిన విషయాలు గుర్తున్నాయని తెలిపిన పవన్, ప్రజలు ఉచితాలు కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. వారు ఉచితాలను అడగడం లేదు, వారు ఎటువంటి సంక్షేమ పథకాలను కోరుకోవడం లేదు కానీ 'మాకు 25 ఏళ్ల భవిష్యత్తు ఇవ్వండి, ఉచితాలు కాదని గట్టిగా చెప్పారని పవన్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మన యువత నిజమైన సామర్థ్యాన్ని మనం ఉపయోగించుకోవాలని వారి కలలను నెరవేర్చుకోవడానికి అర్థం చేసుకోడానికి నేను మన యువతను కలుస్తూనే ఉంటానని ఉద్ఘాటించారు.

# తమ్ముళ్ల తొందర: తంబళ్లపల్లిలో క్యూ కట్టారుగా.. !

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా నిన్న మొన్నటి వరకు వ్యవహరించిన జయ చంద్రారెడ్డి ఇటీవల ఆ పదవి నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. నకిలీ మద్యం కేసులో చంద్రారెడ్డి హస్తం కూడా ఉందని పోలీసులు నిర్ధారించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఫలితంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పోస్టు ఖాళీ అయింది. అయితే, ఇప్పుడు ఈ పోస్టును దక్కించుకునేందుకు తమ్ముళ్ళు క్యూ కట్టారు. మాకంటే మాకే ఇవ్వాలని లెక్కకు మిక్కిలిగా నాయకులు పోటీ పడుతున్నారు.తాజాగా ఇద్దరు నాయకులు వేరువేరుగా వచ్చి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిశారు. తంబళ్లపల్లి ఇన్చార్జి పోస్టు తమకు ఇవ్వాలని ఇద్దరు వేరువేరుగా కోరడం వేరువేరుగా వినతి పత్రాలు ఇవ్వడం పార్టీలో ఆసక్తిగా మారింది. వాస్తవానికి వైసీపీకి కంచుకోటగా ఉన్న తంబళ్లపల్లి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో కూడా వైసిపి నేత పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి విజయం సాధించారు. అయితే గత కొన్ని నెలలుగా టిడిపి ఇన్చార్జిగా ఉన్న జయ చంద్రారెడ్డి ఇక్కడ దూకుడు ప్రదర్శించారు.అన్ని కార్యక్రమాలు ఆయనే నిర్వహించడం, ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా ఆయనే పాల్గొనడం ద్వారా వైసిపిని దాదాపు తెరమరుగు చేయాలన్న వ్యూహంతో అడుగులు వేశారు. కానీ, అనూహ్యంగా నకిలీ మద్యం కేసు రావడంతో ఆయన తప్పుకున్నారు. ఇప్పుడు అదే పోస్టును కోరుకుంటున్న కీలకమైన వారిలో బీసీ నాయకుడు శంకర యాదవ్ తో పాటు శ్రీరామ్ చినబాబు కూడా ఉన్నారు. ఇద్దరు కూడా తమకు కావాలంటే తమకు కావాలని పట్టుబట్టడంతో పాటు స్థానికంగా




ఉన్న పరిస్థితులపై ఇరువురు వేరువేరుగా నివేదికలు సమర్పించారు.మెజారిటీ నాయకులు, కార్యకర్తలు తమతోనే ఉన్నారని తమ ఆధ్వర్యంలోనే పార్టీ పుంజుకుంటుందని వారు చెప్పడం గమనార్హం. అయితే, ఇప్పటికిప్పుడు ఈ వ్యవహారంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదన్నది పల్లా శ్రీనివాసరావు అంతర్గతంగా చెబుతున్న మాట. కొన్నాళ్లపాటు ఆ పోస్టును ఖాళీగానే ఉంచి అసలు నియోజకవర్గం లో ఏం జరుగుతుందన్న విషయంపై చంద్రబాబు ఆరా తీస్తున్నారని ఇప్పటికిప్పుడు వేరే వ్యక్తిని మార్చినా పరిస్థితులు సర్దుబాటు అవుతాయా లేదా అనే అంశంపై కూడా ఆయన చర్చిస్తున్నారని సమాచారం.

అయితే తమకు కావాలంటే తమకు కావాలని నాయకులు పట్టు పట్టడంతో ఈ వ్యవహారం మరింత వివాదంగా మారే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు. ఎలా చూసినా తంబళ్లపల్లి నియోజకవర్గం లో టిడిపి పుంజుకుంటున్న దశలో అనూహ్యంగా నకిలీ మద్యం కేసు రావడం, ఇప్పుడు పదవుల కోసం తమ్ముళ్లు పోటీ పడటం వంటివి పార్టీలో చర్చనీయాంశంగా మారాయి నే చెప్పాలి. మరి చివరికి ఏం జరుగుతుంది చంద్రబాబు ఎలా నిర్ణయం తీసుకుంటారు అనేది చూడాలి.

# గ్రీన్‌కార్డ్‌కు అడ్డంకి.. భర్త గతం భార్య కలను కడతేర్చిందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో ఉన్నత విద్య, మంచి ఉద్యోగం... ఆ తర్వాత అమెరికన్ పౌరుడితో వివాహం చేసుకొని గ్రీన్‌కార్డ్ (శాశ్వత నివాసం) సాధించడం అనేది లక్షలాది మంది విదేశీ విద్యార్థుల కల. కానీ, ఒక్కోసారి అనూహ్య సమస్యలు ఈ కలను కడతేరుస్తాయి. సరిగ్గా అలాంటి పరిస్థితే అమెరికాలో చదువుకుంటున్న ఓ విదేశీ విద్యార్థినికి ఎదురైంది.

తన అమెరికన్ ఫియాన్సీ గతంలో ఉన్న క్రిమినల్ కేసు, ముఖ్యంగా 'వాహనం దొంగతనం' కేసులో ఉన్న ఫెలనీ వారెంట్ ఇప్పుడు ఆమె గ్రీన్‌కార్డ్ కలపై పెను నీడ వేసింది.

**వీసా గడువు – గ్రీన్‌కార్డ్ టెన్షన్**

F-1 విద్యార్థి వీసాతో అమెరికాలో చదువుకున్న ఆ యువతి, ప్రస్తుతం ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ కింద పనిచేస్తోంది. ఈ %ూా% వీసా గడువు డిసెంబర్ వరకు మాత్రమే ఉంది. అంటే ఆ సమయం లోపల ఆమె గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆలస్యం చేస్తే చట్టపరమైన హోదా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ ఒత్తిడిలోనే ఆమె వివాహాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకుంది.

**కఠినమైన తనిఖీలు: జీవిత భాగస్వామి రికార్డే కీలకం**

అమెరికాలో వివాహ ఆధారిత గ్రీన్‌కార్డ్ దరఖాస్తులను యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అధికారులు చాలా కఠినంగా పరిశీలిస్తారు. అభ్యర్థి (ఇక్కడ విద్యార్థిని) ఎలాంటి నేరం చేయకపోయినా, ఆమె భర్త గతంలో నేరాలకు పాల్పడితే, అది అప్లికేషన్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. క్రిమినల్ రికార్డులు ఉన్న జీవిత భాగస్వాములు ఉన్న దరఖాస్తులను USCIS అధికారులు ప్రత్యేకంగా విచారిస్తారు.

అనుమానాస్పద లేదా అసంపూర్తి పత్రాలు ఉన్న దరఖాస్తులకు అధికారులు Notice to Appear (NTA) జారీ చేయవచ్చు. దీని అర్థం, ఆ దరఖాస్తుదారుని డిపోర్టేషన్ (దేశం నుండి




బహిష్కరణ) ప్రక్రియ కోసం ఇమ్మిగ్రేషన్ కోర్టుకు పంపడం. ఈ మధ్యకాలంలో ఇమ్మిగ్రేషన్ విధానాలు మరింత కఠినంగా మారడం, అధికారులకు వ్యక్తిగత విచక్షణ ఆధారంగా కేసులను సమీక్షించే అధికారం ఉండటం వల్ల, ఫలితాలు చాలా అనిశ్చితంగా ఉంటున్నాయి.

**న్యాయ సహాయం... ఇక తప్పనిసరి!**

OPT గడువు సమీపిస్తున్నందున, ఆలస్యం చేయడానికి వీల్లేదు. భర్త గతం భార్య భవిష్యత్తుపై నీడ వేసిన ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, గ్రీన్‌కార్డ్ దరఖాస్తు నిలిపివేయడం సరైన నిర్ణయం కాదు. సరైన న్యాయ సలహా తీసుకోవడం ముఖ్యం.

ఈ యువతి తన అమెరికా కలను నిలబెట్టుకోవాలంటే, అనుభవజ్ఞులైన ఇమ్మిగ్రేషన్ న్యాయవాది సహాయం తీసుకోవడం అత్యంత సురక్షితం. క్రిమినల్ రికార్డు వివరాలను పూర్తిగా విశ్లేషించి, దాని వల్ల ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం ఎలాంటి సమస్యలు వస్తాయో ముందుగానే అంచనా వేయగలరు. దరఖాస్తు తిరస్కరణకు లేదా జాప్యానికి దారితీసే పొరపాట్లు జరగకుండా, అన్ని పత్రాలను పకడ్బందీగా సిద్ధం చేయగలరు.ప్రేమ, వివాహం, గ్రీన్‌కార్డ్ ఈ మూడూ ఆమె జీవితంలోని కీలక దశలు. భర్త గతానికి తగిన చట్టపరమైన పరిష్కారం చూపించి, సమయానుకూలంగా గ్రీన్‌కార్డ్ దరఖాస్తు దాఖలు చేస్తేనే, ఆమె అమెరికా కల నిలబడుతుంది. ఇప్పుడు ఆమె తీసుకోవాల్సిన ప్రతి అడుగు చాలా జాగ్రత్తగా, న్యాయపరమైన సలహాతో కూడుకున్నదై ఉండాలి.

# బీజేపీ బలమేంటో చెప్పిన ఓవైసీ

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాజకీయంగా అత్యంత చురుకైన, అప్రమత్తమైన పార్టీ అని ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీలు అలసత్వం వహిస్తే, "రెప్పపాటులోనే బీజేపీ తన పని పూర్తి చేస్తుంది" అంటూ ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

**బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది!**

హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఒవైసీ, బీజేపీ పనితీరును వివరిస్తూ ప్రతిపక్షాలకు ఒక రకంగా హెచ్చరిక పంపారు. బీజేపీ ఒక "24 గంటలూ పని చేసే పార్టీ" అని ఆయన అభివర్ణించారు. వారి వ్యూహాలు చాలా పక్కాగా ఉంటాయని, రాజకీయాల్లో వారు ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటారని పేర్కొన్నారు.

**ప్రతిపక్షాలకు సూచన**

"ప్రతిపక్షాలు అప్రమత్తంగా లేకపోతే, బీజేపీ తన లక్ష్యాలను సాధించడానికి పెద్దగా సమయం పట్టదు" అని, కేవలం రెప్పపాటులో వారు తమ పని పూర్తి చేస్తారని వ్యాఖ్యానించారు.

**ఓటు చోరీ ఆరోపణలు, ఓటర్ల జాబితా తనిఖీ**

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలను ఆయన ఖండించారు. 2009, 2014 ఎన్నికల సమయంలోనే తన నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో డూప్లికేట్ పేర్లను గుర్తించి తాను సవాల్ చేశానని ఒవైసీ గుర్తు చేశారు. ప్రతి పార్టీ కూడా కేవలం ఆరోపణలు చేయడం కాకుండా, ఓటర్ల లిస్టును సీరియస్‌గా తనిఖీ చేయాలని ఒవైసీ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అవగాహన, ప్రతి ఓటు విలువ చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా బీజేపీ తన శక్తిని, విస్తరణను పెంచుకుంటున్న తరుణంలో, బీజేపీ బలంపై ఒవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రతిపక్షాల ఐక్యత, వ్యూహాలపై కొత్త చర్చకు దారితీస్తున్నాయి. ప్రతిపక్షాలు తమ కార్యాచరణను పునఃపరిశీలించుకోవాల్సిన అవసరాన్ని ఆయన మాటలు బలంగా స్పష్టం చేస్తున్నాయి.

**బీజేపీ ప్రధాన బలాలు**

బలమైన జాతీయవాద భావజాలం హిందుత్వం : భారతీయ



సంస్కృతి, హిందూ మతం..ఇతర భారతీయ మతాల (జైన, సిక్కు, బౌద్ధ) రక్షకురాలిగా తనను తాను భావించడం. జాతీయవాదం, సాంస్కృతిక సంప్రదాయాలను బలంగా నమ్ముతుంది.

**భావసారూప్యత:** ఈ భావజాలం పార్టీకి కోర్ ఓటర్లను మరియు పటిష్టమైన మద్దతుదారుల సమూహాన్ని అందిస్తుంది.

**పటిష్టమైన సంస్థాగత యంత్రాంగం :** బీజేపీకి దేశవ్యాప్తంగా బలమైన పార్టీ యంత్రాంగం ఉంది. బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కమిటీలు, కార్యకర్తల నెట్‌వర్క్ చాలా పటిష్టంగా ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలలో ఒకటిగా 170 మిలియన్లకు పైగా సభ్యులు ఉన్నట్లు పేర్కొంది (2022 నాటికి).కేంద్రంలో అధికారం – నాయకత్వం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనాదరణ.. నిర్ణయాత్మక నాయకత్వం పార్టీకి ప్రధాన బలం. ఆయన నేతృత్వంలో కేంద్రంలో వరుసగా మూడుసార్లు (కూటమితో కలిపి) ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.

చారిత్రక విజయాలు: 1984లో కేవలం 2 సీట్లతో మొదలై, 2019 లోక్‌సభ ఎన్నికల్లో 303 సీట్లు గెలుచుకోవడం ఈ పార్టీ బలాన్ని సూచిస్తుంది.**కీలక విధాన నిర్ణయాలు :** ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం వంటి హామీలను నెరవేర్చడం ద్వారా తమ నిబద్ధతను నిరూపించుకుంది. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని చెప్పుకోవడం, అలాగే అనేక సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు (ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గ్యాస్ కనెక్షన్లు, టాయిలెట్లు, తాగునీటి సదుపాయం) అమలు చేయడం.

**కూటమి బలం :** నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ కూటమిని ఏర్పాటు చేయడం ద్వారా లోక్‌సభలో సంఖ్యా బలాన్ని పెంచుకొని కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది.మొత్తంగా బీజేపీతో పోలిస్తే కాంగ్రెస్ సహా ఏ ప్రతిపక్షం కూడా బలమైన ప్రత్యర్థిగా కనిపించడం లేదు. అందుకే ఓవైసీ కూడా బీజేపీ ఏమరపాటుగా ఉంటే ఏసేస్తుందని స్పష్టం చేశాడు.

## మా బౌలర్లను మరీ అంతలా కొట్టొద్దయ్యా.. టీమిండియా ఓపెనర్‌కు లారా స్వీట్ రిక్వెస్ట్






**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ భారీ సెంచరీ చేసి అదరగొట్టాడు. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో 175 పరుగులు చేసి విండీస్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చూపించాడు. దాదాపు 70 స్ట్రైక్ రేట్ తో జైశ్వాల్ బ్యాటింగ్ చేయడం విశేషం. ఈ టీమిండియా ఓపెనర్ ను ఔట్ చేయడానికి విండీస్ బౌలర్ల వల్ల కాలేదు. చివరికి రనౌట్ రూపంలో ఔట్ కావడంతో వెస్టిండీస్ జట్టు ఊపిరి పీల్చుకుంది. ఈ మ్యాచ్ లో జైశ్వాల్ ఇన్నింగ్స్ కు విండీస్ దిగ్గజ బ్యాటర్ బ్రియాన్ లారా ఫిదా అయ్యాడు. మ్యాచ్ తర్వాత జైశ్వాల్ ఇన్నింగ్స్ ను ప్రశంసించాడు. తొలి రోజు మ్యాచ్ ముగిసిన తర్వాత లారా జైశ్వాల్ దగ్గరకు వచ్చి సరదాగా ముచ్చటించాడు. ఈ సంభాషణలో భాగంగా ఈ విండీస్ లెజెండ్ ఓ స్పెషల్ రిక్వెస్ట్ చేయడం గమనార్హం. మరీ ఎక్కువగా మా బౌలర్లను కొట్టొద్దని సరదాగా రిక్వెస్ట్ చేశాడు. ఆ తర్వాత 'సరదాగా అంటున్నాను. నువ్వు చాలా బాగా ఆడావు' అని ప్రశంసించాడు. యశస్వి కూడా నవ్వుతోనే సమాధానం ఇచ్చాడు. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో తొలి రోజు జైశ్వాల్ సెంచరీ బాదితే రెండో రోజు గిల్ శతకం కొట్టాడు. జైస్వాల్ 604 రోజుల తర్వాత స్వదేశంలో మూడు అంకెల మార్కును చేరుకున్నాడు. చివరిసారిగా 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో జైశ్వాల్ సెంచరీ చేశాడు. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో రెండు డబుల్ సెంచరీలు చేయడం విశేషం. అప్పటి నుంచి స్వదేశంలో ఐదు హాఫ్ సెంచరీలు చేసినా సెంచరీ మార్క్ అందుకోలేకపోయారు. 23 ఏళ్ళ వయసులోనే 7 సెంచరీలు బాదిన జైశ్వాల్ అరుదైన ఘనతలను అందుకున్నాడు. అతిచిన్న వయస్సు (23 ఏళ్లు)లోనే టెస్ట్ ఫార్మాట్?లో అత్యధిక (5) సార్లు 150 ప్లస్ స్కోర్లు సాధించిన

రెండో ఆటగాడిగా రికార్డ్ సృష్టించాడు. జైశ్వాల్ 23 ఏళ్ల వయసులో 5 సార్లు 150 ప్లస్ స్కోర్ చేశాడు. జైశ్వాల్ కంటే ముందు ఈ రికార్డ్ ఆసీస్ దిగ్గజం సర్ బ్రాడ్ మాన్ పేరిట ఉంది.బ్రాడ్ మాన్ 23 ఏళ్ల వయసులో 8 సార్లు 150 ప్లస్ స్కోర్ చేసి ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈయన తర్వాత 5 సార్లు 150 స్కోర్ చేసి జైశ్వాల్ రెండో స్థానంలో ఉన్నాడు. తద్వారా148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో డాన్ బ్రాడ్‌మాన్ మాత్రమే సాధించిన ఘనతను యశస్వి జైస్వాల్ సాధించడం ద్వారా పుస్తకాలలో తన పేరును లిఖించుకున్నాడు. 22 ఫోర్లతో 258 బంతుల్లో 175 పరుగులు చేసిన జైశ్వాల్ టెస్ట్ క్రికెట్ కెరీర్?లో ఇది ఏడో సెంచరీ కావడం విశేషం. ఇందులో 5 సెంచరీలు 150 ప్లస్ స్కోర్ కావడం మరో హైలైట్.

## ఒక్క దెబ్బకు మూడు రికార్డులు బ్రేక్: మహిళల వన్డే క్రికెట్ హిస్టరీలోనే తొలి ప్లేయర్‌గా స్మృతి రేర్ ఫీట్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది ?ఫుల్ ఫామ్?లో ఉన్న టీమిండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మందనా రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే వన్డే ఫార్మాట్?లో తాజాగా మరో మూడు అరుదైన రికార్డులు సొంతం చేసుకుంది మందనా. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో ఒక క్యాలెండర్ ఇయర్?లో 1000 పరుగులు చేసిన ఏకైక ప్లేయర్‌గా రికార్డ్ సృష్టించింది. ఉమెన్స్ వరల్డ్ కప్?లో భాగంగా విశాఖపట్నంలో ఆదివారం (అక్టోబర్ 12) ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచులో మందనా ఈ ఫీట్ నెలకొల్పింది. దీంతో పాటుగా భారత్ తరుపున వన్డేల్లో 5 వేల పరుగులు పూర్తి చేసుకున్న రెండో మహిళా క్రికెటర్?గా నిలిచింది. ఈ జాబితాలో మందనా కంటే ముందు టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఉన్నారు. మిథాలీ వన్డేల్లో 7,805 పరుగులు చేసి –భారత్?తో పాటు మహిళల వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన తొలి మహిళా క్రికెటర్?గా కొనసాగుతున్నారు.



**మహిళల వన్డేల్లో ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు**

1,068 – స్మృతి మంధాన (భారతదేశం), 18 ఇన్నింగ్స్‌లో 2025
970 – బెలిండా క్లార్క్ (ఆస్ట్రేలియా), 14 ఇన్నింగ్స్‌లలో – 1997
882 – లారా వోల్వార్ట్ (దక్షిణాఫ్రికా), 18 ఇన్నింగ్స్‌లలో – 2022
880 – డెబ్బీ హాక్లీ (న్యూజిలాండ్), 16 ఇన్నింగ్స్‌లలో – 1997
853 – అమీ సాటర్త్‌వైట్ (న్యూజిలాండ్), 14 ఇన్నింగ్స్‌లలో – 2016

**మహిళల వన్డేల్లో అత్యధిక పరుగులు**

7,805 – మిథాలీ రాజ్ (భారతదేశం), 211 ఇన్నింగ్స్‌లలో
5,992 – షార్లెట్ ఎడ్వర్డ్స్ (ఇంగ్లాండ్), 180 ఇన్నింగ్స్‌లలో
5,925 – సుజీ బేట్స్ (న్యూజిలాండ్), 167 ఇన్నింగ్స్‌లలో
5.873 – స్టెఫానీ టేలర్ (వెస్టిండీస్), 163 ఇన్నింగ్స్‌లలో
5,022 – స్మృతి మంధాన (భారతదేశం), 112 ఇన్నింగ్స్‌లలో

## జట్టు కోసం గాయంతోనే బ్యాటింగ్.. చివరికి వీల్ చైర్‌లో గ్రౌండ్ నుంచి బయటకి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్ సీనియర్ బ్యాటర్ రహమత్ షా చూపించిన పట్టుదలకు హ్యాట్సాఫ్ చెప్పకుండా ఉండలేం. తీవ్ర గాయంతో గ్రౌండ్ నుంచి బయటకు వెళ్లిన రహమత్ షా.. గాయం వేధిస్తున్న జట్టు కోసం మళ్ళీ గ్రౌండ్ లోకి బ్యాటింగ్ చేయడానికి వచ్చి తన డెడికేషన్ చూపించాడు. శనివారం (అక్టోబర్ 11) అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో బంగ్లాదేశ్ తో జరిగిన రెండో వన్డే మ్యాచ్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇన్నింగ్స్ 15వ ఓవర్లో రహమత్ షా కాలికి తీవ్ర గాయం కావడం కావడంతో బ్యాటింగ్ కొనసాగించలేకపోయాడు. దీంతో గ్రౌండ్ వదిలి రిటైర్డ్ హర్ట్ గా వెళ్ళిపోయాడు. జట్టు 9 వ వికెట్ కోల్పోయినప్పుడు రహమత్ షా తన పట్టుదలను చూపించాడు. తన నొప్పిని పక్కనపెట్టి జట్టు కోసం బ్యాటింగ్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. కానీ ఈ ఆఫ్ఘన్ బ్యాటర్ ఒక బంతి మాత్రమే అడగలిగాడు. ఆ తర్వాత క్రీజులో నిలబడలేకపోయాడు. దీంతో వీల్‌చైర్‌లో గ్రౌండ్ నుండి తీసుకు వెళ్లాల్సి వచ్చింది. రహమత్ వీల్‌చైర్‌లో మైదానం నుంచి బయటకు వెళ్తున్న క్లిప్‌ను ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తమ అధికారిక ఎక్స్ లో పోస్ట్ చేసింది. " దేశం కోసం తన శరీరాన్ని త్యాగం చేసిన రహమత్ షా తన డెడికేషన్ చూపించాడు. అతను నడవలేకపోయినా బ్యాటింగ్ చేయడానికి సిద్ధపడ్డాడు". అని ఏసీబీ తమ ప్లేయర్ గురించి గొప్పగా పోస్ట్ చేసింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఏకపక్షంగా జరిగిన రెండో వన్డేలో బంగ్లాదేశ్ పై 81 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్ ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ 44.5 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ ఒక్కడే పోరాడాడు. 95 పరుగులు చేసి జట్టు స్కోర్ లో సగానికి పైగా రన్స్ చేశాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహిదీ హసన్ మీరాజ్ మూడు వికెట్లతో రాణించాడు. 191 పరుగుల ఛేజింగ్ లో బంగ్లాదేశ్ కేవలం 28.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. రషీద్ ఖాన్ 5 వికెట్లు పడగొట్టి ఆఫ్ఘన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.



## క్రేజీ కాంబో షూటింగ్ పూర్తి.. త్వరలోనే అనౌన్స్‌మెంట్

కొన్ని కాంబినేషన్లకు ఉండే క్రేజ్, వాటికి ఉండే హైప్ వేరు. అయితే కొన్ని ఊహించని కాంబినేషన్లు కూడా చిత్ర పరిశ్రమలో ఆసక్తిని పెంచుతాయి. ఇప్పుడలాంటి కాంబినేషనే బాలీవుడ్ లో ఒకటి తెరకెక్కుతుంది. అదే రణ్‌వీర్ సింగ్, శ్రీలీల, బాబీ డియోల్ కలిసి చేస్తున్న సినిమా. వీరంతా కలిసి సినిమా చేయడంతో దీనికి సంబంధించిన అప్డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా అని అందరూ వెయిట్ చేస్తున్నారు.

**షూటింగ్ పూర్తి చేసుకున్న రణ్‌వీర్, శ్రీలీల మూవీ**

రణ్‌వీర్, శ్రీలీల కలిసి సినిమా చేస్తున్నారని వార్తలొచ్చినప్పటి నుంచి ఈ సినిమాపై ఆడియన్స్ ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. ఈ ప్రాజెక్టు నుంచి లీకైన కొన్ని లుక్స్ మరియు సెట్ లో కొన్ని స్పష్టమైన ఫోటోలు ఆ ఆసక్తిని ఇంకాస్త పెంచగా, ఆ సినిమా గురించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వినిపిస్తోంది. రణ్‌వీర్, శ్రీలీల, బాబీ డియోల్ నటిస్తున్న ప్రాజెక్టుకు సంబంధించిన షూటింగ్ ఇప్పటికే పూర్తైందని తెలుస్తోంది.

**వర్కవుట్ అయిన లీడ్ రోల్స్ కెమిస్ట్రీ**

సినిమాలో రణ్‌వీర్ మరియు శ్రీలీల మధ్య కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అవడంతో పాటూ సినిమాలో వారి పెయిర్ చాలా ఫ్రెష్ గా, ఎనర్జిటిక్ గా ఉందని, వారిద్దరి యాక్టింగ్ ఆడియన్స్ ను కచ్చితంగా ఆశ్చర్యపరుస్తుందని, వారంలోపే ఈ సినిమాకు సంబంధించిన మేజర్ అనౌన్స్‌మెంట్ రానుందని అంటున్నారు. అయితే ఈ మూవీ టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడి కాలేదు.

**డిసెంబర్ 5న ధురంధర్ రిలీజ్**

ఈ ఇయర్ లో రానున్న మోస్ట్ ఎగ్జైటింగ్ ప్రాజెక్టుగా ఈ మూవీని నిలపాలని మేకర్స్ ప్లాన్ చేస్తుండగా, సినిమాలో రణ్‌వీర్ స్క్రీన్ ప్రెజెన్స్, శ్రీలీల గ్లామర్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనున్నాయని సన్నిహిత వర్గాలంటున్నాయి. రణ్‌వీర్ సింగ్ ఓ వైపు ఈ ప్రాజెక్టు చేస్తూనే మరోవైపు ధురంధర్ అనే సినిమాను కూడా చేస్తున్నారు. రియల్ లైఫ్ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ధురంధర్ డిసెంబర్ 5న రిలీజ్ కానుండగా ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com